పెన్ పవర్
తెలంగాణ రౌండప్



# ఇందిరా , ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రజాపాలన

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం గర్వించ దగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడిన సీఎం.. దేశ చరిత్రను మలుపు తిప్పిన ముగ్గురు మహనీయుల లను అందరు గుర్తుపెట్టుకోవాలన్నారు. అందులో ఒకరు దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన ఓటు హక్కు కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్, లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ప్రపంచం ముందు దేశం తల ఎత్తుకునేలా చేసిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ.. ఆ తర్వాత నీతి, నిజాయితీ, ఉక్కు సంకల్పంతో దేశం గర్వించేలా పాలన సాగించిన మూడో తరం గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. ఎన్టీఆర్ ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదని.. ఆయన ఒక వ్యవస్థ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాడు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి.. ఎప్పుడూ పాలితులుగా మిగిలిపోయిన బలహీన వర్గాలను పాలకులుగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ఎంతో మంది సామాన్యులకు ఆయన రాజకీయ భిక్ష పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇందిరమ్మ స్ఫూర్తితో పాటు ఎన్టీఆర్ ఆలోచనా విధానాన్ని కూడా అమలు చేస్తోందని సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.

నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పక్కా ఇండ్ల పథకమే.. నేటి మా ఇందిరమ్మ ఇండ్లు.. నాడు ఆయన తెచ్చిన జనతా వస్త్రాలే.. నేటి ఇందిరమ్మ చీరలకు స్ఫూర్తి. ఆస్తిలో ఆడబిడ్డలకు హక్కు కల్పించిన ఎన్టీఆర్ స్ఫూర్తితోనే.. నేడు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది అని రేవంత్ అన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి చెప్పారు. నాడు ఎన్టీఆర్ యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తే.. నేడు తమ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని, మొదటి ఏడాదే రికార్డు స్థాయిలో 67 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతోందని, 2034 వరకు తెలంగాణలో మాదే అధికారమని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నేడు.. రేపు వడగాలులు

### పలు జిల్లాలకు వర్ష సూచన

### 12 జిల్లాల్లో 46 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో.. శనివారం వీటితోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోనూ వడగాలులు నమోదవుతాయని పేర్కొంది. శుక్ర, శనివారాల్లో ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో (గంటకు 40–50 కి.మీ.) కూడిన వర్షాలు కురుస్తాయని సూచించింది. వచ్చే నెల మూడో తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు నైరుతి రుతుపవనాల్లో కొద్దిగా కదలికలు ప్రారంభమయ్యాయి. బంగాళాఖాతంలో ఎగువకు రుతుపవనాలు కదిలేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు ఐఎండీ ఓ ప్రకటనలో తెలిపింది. గురువారం రాష్ట్రంలో ఎండలు దంచికొట్టాయి. బుధవారం వాతావరణం కాస్త చల్లగా అనిపించినా.. తెల్లారేసరికి అంతా మారిపోయింది. 12 జిల్లాల్లో 46 డిగ్రీలు.. ఆపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో 46.4 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. పెద్దపల్లి జిల్లా ముత్తారం 46.3, వరంగల్ జిల్లా సంగెం 46.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం 46.2, ఖమ్మం జిల్లా ఏన్కూరు 46.2, కుమురం భీం జిల్లా బెజ్జూరు 46.2, నిజామాబాద్ జిల్లా బోధన్ 46.2, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ 46.1, జగిత్యాల జిల్లా యెండపల్లి 46.1, మహబూబాబాద్ జిల్లా గార్ల 46.1, సూర్యాపేట జిల్లా నాగారం 46.1, నిర్మల్ జిల్లా కేంద్రంలో (నిర్మల్ గ్రామీణ మండలం) 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## మాటకు మంత్రి పొంగులేటి కట్టుబడి ఉండాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. "ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు

-4 లో

# డిజిటల్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

### ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లలో దేశంలోనే అగ్రగామి

### అసోచామ్–పీడబ్ల్యూసీ నివేదికలో వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశాన్ని ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ముందుకు నడిపించడంలో తెలంగాణ డిజిటల్ పవర్‌హౌస్‌గా మారిందని అసోచామ్–పీడబ్ల్యూసీ నివేదిక తెలిపింది. ఏఐ, క్లౌడ్‌కంప్యూటింగ్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం గణనీయంగా ముందుకు వెళ్తోందని పేర్కొంది. హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్‌గా మారిందని.. హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ప్రాంతాలు అగ్రశ్రేణి ప్రతిభను ఆకర్షించే ప్రపంచస్థాయి వసతులతో కూడిన క్యాంపస్‌లుగా మారాయని తెలిపింది. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరించింది. తెలంగాణ డేటాసెంటర్లు, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్న విధానంపై అసోచామ్, పీడబ్ల్యూసీ సంయుక్తంగా గురువారం నివేదిక విడుదల చేశాయి. ప్రత్యేక ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ఈ నివేదిక సూచించింది.

**ముఖ్యాంశాలు, సూచనలు**

ఐటీ కారిడార్‌లో పెద్దఎత్తున డేటా సెంటర్లతో పురపాలక ఆదాయం 15% పెరిగింది. విదేశీ పెట్టుబడులు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచాయి. భూమి కేటాయింపులు, సబ్సిడీల కన్నా వీటి

-4 లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 2 లేదా 3న ఎఫ్‌సీడీఏ కార్యాలయానికి సీఎం ప్రారంభోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయం ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా జూన్ 2 లేదా 3న ప్రారంభించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఆ కార్యక్రమానికి ముందు పనుల పురోగతిని పరిశీలించేందుకు తాము వచ్చామని పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వద్ద ప్రతిష్ఠాత్మక ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం పనులను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులనూ మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు విలేకరులతో మాట్లాడారు. "ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును భవిష్యత్తులో గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మా ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం. ఇప్పటికే పోలీస్ కమిషనరేట్‌ని ఏర్పాటు చేశాం. ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సైతం ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని తెలిపారు.

**దేశానికే తలమానికం: పొంగులేటి**

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం

-4 లో

# ఓలా డ్రైవర్‌కు కన్స్యూమర్ కోర్టు షాక్: మహిళను రాంగ్ ప్లేస్‌లో దించినందుకు రూ.50 వేల జరిమానా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ మహిళను నడిరోడ్డుపై వదిలేసి వెళ్లి పోయిన ఓలా డ్రైవర్ కు షాకిచ్చింది కన్స్యూమర్ కోర్టు. ఓలా యాప్ లో ఆటో బుక్ చేసుకుంటే దించాల్సిన చోట దించకుండా 20 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లి అదనంగా డబ్బులు డిమాండ్ చేశాడు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆ మహిళ కీలకమైన జూనియర్ సివిల్ జడ్జి మెయిన్స్ రాసేందుకు వెళ్తూ తీవ్ర మానసిక క్షోభకు గురైంది. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో కన్స్యూమర్ కోర్టు ఓలా డ్రైవర్ కు 50వేల రూపాయల జరిమాని విధించినంది. డ్రైవర్లపై గట్టి నిఘా పెట్టాలని ఓలా యాజమాన్యానికి సూచించింది. ఈ ఘటన ఏపీలోని గుంటూరు జిల్లాలో జరిగింది. పూర్తి వివరాలు తెలుసుకుందాం..

ఆంధ్రప్రదేశ్‌లో ఓలా సేవలపై వినియోగదారుల కమిషన్ కీలక తీర్పు వెలువరించింది. జూనియర్ సివిల్ జడ్జి మెయిన్స్ పరీక్షకు వెళ్తున్న మహిళా అభ్యర్థిని మార్గమధ్యంలో వదిలేసిన ఘటనలో ఓలాకు రూ.50 వేల నష్టపరిహారం విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి ఓలా ఆటో బుక్ చేసుకున్న అభ్యర్థి ఉల్లాజీ చెన్నమ్మకు డ్రైవర్ తీవ్ర ఇబ్బందులు గురి చేశాడు. యాప్‌లో చూపిన వాహనం కాకుండా వేరే వాహనంతో వచ్చిన డ్రైవర్, ర్యూ తీసుకున్న తర్వాత సరైన మార్గంలో వెళ్లకుండా దారి మళ్లించి అదనపు డబ్బు డిమాండ్ చేశాడు. ఆమె నిరాకరించడంతో, ఆమెను ,ఆమె తల్లిని రోడ్డుమధ్యలో దింపేసి వెళ్లిపోయాడు. ఈ ఘటనపై స్పందించిన కర్నూలు జిల్లా వినియోగదారుల కమిషన్.. కేవలం ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం అని చెప్పుకుని బాధ్యత నుంచి తప్పించుకోలేరు అంటూ ఓలాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఓ మహిళా కీలకమైన పరీక్షకు వెళ్తున్న సమయంలో జరిగిన ఈ ఘటన మానసిక వేదన, భయం, అవమానానికి గురిచేసిందని అభిప్రాయపడింది. అలాగే, డ్రైవర్లపై కఠిన పర్యవేక్షణ, భద్రతా చర్యలు తీసుకోవాలని ఓలాకు సూచించింది. ఈ తీర్పు యాప్ ఆధారిత క్యాబ్ సేవల బాధ్యతపై కీలక సందేశంగా మారింది.

# జూన్ 10 నాటికి రాష్ట్రాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** మే చివరివారం రాగానే ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది పదిరోజులు ఆలస్యం కానున్నాయి. మే 28న కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు జూన్ 1 వ తేదీ నాటికి కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు కేరళను తాకడానికి రెండు రోజులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో జూన్ 5 నాటికి ఏపీని తాకనున్నాయి. జూన్ రెండో వారంలో జూన్ 10 వ తేదీ నాటికి తెలంగాణను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాల రాక గతంలో కంటే పదిరోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గతేడాది మే 31 నుండి జూన్ 1 మధ్య రుతుపవనాలు తెలంగాణను తాకాయి. దేశంలో నైరుతి రుతుపవనాల గమనం రెండు, మూడు రోజుల్లో మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్ పరిసరాలు, అలాగే నైరుతి, తూర్పు-మధ్య, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంతో పాటు ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన భాగాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత విస్తరించేందుకు మార్గం సుగమమైంది. దీనివల్ల రానున్న రోజుల్లో వర్షాలు ఊపందుకోనున్నాయి.

**మోస్తరు వర్షాలు:**

రాష్ట్రంలో రాగల మూడు రోజులు మోస్తరు వర్షాలతో పాటు, పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో గంటలకు 40 నుండి 50 కి.మీ వేగంతో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అలాగే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లా వేములపల్లిలో 46.5, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకలో 46.4, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 46.4, కుమరం భీం జిల్లా దహేగావ్ లో 46.4, నిజామాబాద్ జిల్లా ఆలూర్ లో 46.4, సూర్యాపేట జిల్లా గరిడే పల్లిలో 46.4, ఖమ్మం జిల్లా ఎంకూరులో 46.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఒకవైపు ఉపశమనం... మరోవైపు అల్లకల్లోలం

**హైదరాబాద్ పెన్ పవర్:** గత రెండు నెలలుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు గురువారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షం ఒకవైపు ఉపశమనం కలిగిస్తూనే, మరోవైపు అల్లకల్లోలం సృష్టించింది. గురువారం రాత్రి 8:30 గంటల నుంచి 9:30 గంటల వరకు ఏకధాటిగా ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో వైరాలో జనజీవనం స్తంభించిపోయింది. ఈదురుగాలుల బీభత్సంతో వైరాతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. అంతేకాకుండా విద్యుత్ లైన్లు తెగిపోయాయి. వైరాలోని మధిర క్రాస్ రోడ్‌తో పాటు ఎనిమిదో వార్డులో విద్యుత్ లైన్లు తెగి రోడ్డు పై పడ్డాయి. దీంతో వెంటనే స్పందించిన వైరా ఎస్సై పుష్పాల రామారావు, విద్యుత్ శాఖ డీఈ యల్లంపల్లి రమేష్ కుమార్ యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. రోడ్ల పక్కన కూలిన చెట్లను వర్షంలోనే ఎస్సై పుష్పాల రామారావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జేసీబీ సహాయంతో తొలగించారు. మరోవైపు విద్యుత్ శాఖ డీఈ యల్లంపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏడీఈ పోతగాని రమేష్, ఏఈ పాలేటి వెంకటసాయి వర్షంలోనే పడిపోయిన స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ లైన్లను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ యల్లంపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు



విరిగిపోయి, విద్యుత్ లైన్లు తెగిపోయాయని తెలిపారు. వర్షం ఆగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు ఎస్సై పుష్పాల రామారావు వైరాతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ రోడ్ల పై పడిపోయిన చెట్లను తొలగిస్తున్నారు. వర్షంలో సైతం ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్న పోలీస్, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

# ఆర్టీసీ విలీనంపై కాంగ్రెస్ సర్కారు మాట నిలబెట్టుకుంటుంది



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డితో కలిసి వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసింది. ఆర్టీసీ విలీన ప్రస్తుత పరిణామాలను వివరిస్తూ ఓ వినతిపత్రాన్ని సమర్పించింది. యూనియన్ ఎన్నికల కంటే ముందే, జూన్ 2వ తేదీన విలీనానికి సంబంధించిన అపాయింటెడ్ డే ను ప్రభుత్వం ప్రకటించేలా చొరవ చూపాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విడుదలకు తగిన నిధులు కేటాయించాలని జేఏసీ నాయకులు ఈ సందర్భంగా కోరారు. దీనిపై వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ... జూన్ 2న అపాయింటెడ్ డేట్ ప్రకటనతో పాటు, విలీన విధివిధానాల కోసం అధికారులు, కార్మిక సంఘాలతో కమిటీ వేసేలా

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆంధ్రాలో ఆర్టీసీ ఉద్యోగులకు జరిగిన నష్టం తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ కార్మికులకు మేలు చేయాలన్నదే సీఎం సంకల్పమని, విలీనం సజావుగా సాగేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. కార్మికుల మనోభావాలను అర్థం చేసుకుని స్పష్టమైన హామీ ఇచ్చినందుకు వేం నరేందర్ రెడ్డికి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా, కో-కన్వీనర్లు యాదగిరి, బాబు, బుద్ధ విశాల్, రవికిరణ్, కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాటకు మంత్రి పొంగులేటి కట్టుబడి ఉండాలి

-3 పేజి తరువాయి

నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 2 లేదా 3న ఎఫ్‌సీడీఏ కార్యాలయానికి సీఎం ప్రారంభోత్సవం

-3 పేజి తరువాయి

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. "ప్రభుత్వం ఆటుపోట్లను అధిగమిస్తూ... సమస్యలను పరిష్కరిస్తూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోంది. ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాకుండా దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటోంది. దీని ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న స్కిల్స్ యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. పనుల పురోగతిపై సమీక్షించి నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తాం" అని అన్నారు. కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె.శశాంక, మహేశ్వరం డీసీపీ కె.నారాయణరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిటల్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

-3 పేజి తరువాయి

ఏర్పాటుతో దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు ఎక్కువ.

తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలతో హైదరాబాద్ దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఐటీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. పరిశ్రమలకు 24 గంటల నిరంతర విద్యుత్తు సానుకూలాంశం.

రాష్ట్రం అగ్రశ్రేణి విద్యాసంస్థల కేంద్రంగా ఉంది. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ, ఏఐకేఏఎం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్ హబ్ సంస్థలు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్, భవిష్యత్తు సాంకేతికలకు అనుగుణంగా నిపుణులను తీర్చిదిద్దుతున్నాయి.

వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు ఐటీ విప్లవాన్ని విస్తరించడంతో రాజధాని వెలుపలా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి.

2023-24తో పోలిస్తే ఐటీ ఎగుమతులు 16.6% వృద్ధితో 2024-25 నాటికి రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.39 లక్షలకు చేరింది. హైదరాబాద్ 1,500 కన్నా ఎక్కువ ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలకు కేంద్రంగా ఉంది.

దేశవ్యాప్తంగా జీసీసీల్లో 20 శాతానికి పైగా ఇక్కడే ఉన్నాయి. రెండేళ్లలో తెలంగాణ వివిధ రంగాల్లో పెట్టుబడులను, ప్రధాన జీసీసీలను ఆకర్షించింది. గత ఏడాది అక్టోబరు నాటికి కొత్తగా 40 జీసీసీలు హైదరాబాద్‌కి వచ్చాయి. ఇది దేశంలోనే అత్యధికం.

**మూడంచెల వ్యూహం..**

2025-26: ఐటీ, డేటాసెంటర్ పెట్టుబడుల్లో వేగం పెంచేందుకు అనుమతులు, భూకేటాయింపు ప్రక్రియ వేగం చేయాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ ఇన్‌ఫ్రాలో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

2027-28: ట్రాన్స్‌మిషన్ నష్టాలు, భూసేకరణ వ్యయం తగ్గించేందుకు మాడ్యులర్ డేటా సెంటర్లు నిర్మించాలి.

2029-30: ఏఐ పరిశోధనలను వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువచ్చేందుకు టీహబ్ వంటి కేంద్రాలను విస్తరించడం ద్వారా స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం పెంచాలి.

ఏకీకృత జాతీయ విధానం ద్వారా విద్యుత్తు, టెలికాం, పర్యావరణం, మున్సిపల్ అనుమతులు ఒకేచోట అందించాలి.

## మహబూబ్‌నగర్‌లో దొంగల ఘాతుకం.. ఏకంగా ఎస్బీఐ ఏటీఎం మిషన్‌నే ఎత్తుకెళ్లిన వైనం!

**హైదరాబాద్ పెన్ పవర్:** మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా సమీపంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్బీఐ ఏటీఎం సెంటర్‌లోకి చొరబడి, ఏకంగా ఏటీఎం మిషన్‌నే ఒక వాహనంలో వేసుకుని గుట్టుచప్పుడు కాకుండా పారిపోయారు.

పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు.. లోపలికి వెళ్లగానే పవర్ సప్లై కట్ చేసి, సీసీటీవీ కెమెరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఆపై బోయపల్లి సమీపంలోని పొలాల్లోకి మిషన్‌ను తీసుకెళ్లి, గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులోని నగదును ఊడ్చేశారు.

ఖాళీ ఏటీఎం బాక్స్‌ను పొలాల్లోనే వదిలేసి పరారవ్వగా.. అసలు ఎంత మొత్తంలో నగదు చోరీకి గురైందనేది బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన తర్వాతే చెప్తామని పోలీసులు వెల్లడించారు. క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ముమ్మరం చేశారు

## నేడు గాంధీభవన్ లో టీపీసీసీ పీఏసీ, అడ్వయిజరీ కమిటీల భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ప్రారంభం కాబోతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపైన పార్టీ శ్రేణులకు, ప్రధానంగా ఈ ప్రక్రియలో అత్యంత కీలకమైన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ)కు అవగాహన కల్పించేందుకు, పార్టీ పరంగా చేపట్టాల్సిన కీలక అంశాలను చర్చించేందుకు నేడు టీపీసీసీ కీలక సమావేశాలను ఏర్పాటు చేసింది. గాంధీభవన్ లో ఉదయం 10.30 గం.ల నుంచి సాయంత్రం వరకూ ఎస్ఐఆర్, బీఎల్ఏలకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రధానంగా ఎస్ఐఆర్ పైన తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఇటీవలనే టీపీసీసీ ఈసీ కమిటీ ఆధ్వర్యంలో సీఈసీకి వినతిపత్రం ఇచ్చింది. దీనికి సంబంధించి రాష్ట్రంలో జరగబోయే ఎస్ఐఆర్ అంశంలో బీఎల్ఏల పాత్రను గురించి వారికి పూర్తి అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ కార్యక్రమం అయిన తర్వాత సాయంత్రం కీలకమైన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, అడ్వయిజరీ కమిటీల సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇంచార్జి కార్యదర్శి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్?మహేష్?కుమార్ గౌడ్, పీఏసీ, అడ్వయిజరీ కమిటీల సభ్యులు, సీనియర్ నేతలు హాజరుకానున్నారు. కాగా పీఏసీ, అడ్వయిజరీ కమిటీ సమావేశాల్లో ప్రధానంగా పార్టీ పరంగా చేపట్టవల్సిన కార్యక్రమాలు, ఎస్ఐఆర్ పైన చర్చ, జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపైన ఈ సమావేశాల్లో చర్చిస్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ పార్టీపై బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను సీఎం పీఠం నుండి తొలగిస్తూ కాంగ్రెస్ బీసీలకు ద్రోహం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను తొలగించడం అన్యాయం . బీసీలు పాలకులుగా ఉండటం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. రాహుల్ గాంధీ మాటలకు, ఆచరణకు ఎక్కడ పొంతన లేదని అన్నారు.

రాహుల్ గాంధీ నోట పేరుకే కులగణన, ఎవరి వాటా వారి కే అన్నమాట అన్నది నీటి మూట లాంటిది. దేశంలోని 29 రాష్ట్రాల్లో కాంగ్రెస్ సీఎంలు నాలుగు రాష్ట్రాలు మాత్రమే. అందులో సిద్ధిరామయ్య తప్ప మూడు రాష్ట్రాల సీఎంలు అగ్రవర్ణాలే . నేడు కర్ణాటక సీఎం సిద్దరామయ్యను తొలగించడంతో ఇక నాలుగు రాష్ట్రాలు అగ్రకుల సీఎంలే . తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇక కర్ణాటక రాష్ట్రం కూడా కాంగ్రెస్ అగ్రకులలాకే సీఎం పీఠశీ కట్టబెడుతుంది. బిసి గౌర్రె కాపరుల కుటుంబం నుండి వచ్చిన సిద్ధరామయ్యను తొలగించి బడా వ్యాపార వేత్త, అగ్రకులానికి చెందిన డీకే శివకుమార్ నియమించి కాంగ్రెస్ పార్టీ దేశంలో సామాజిక న్యాయాన్ని బొంద పెట్టింది .

నాటి నెహ్రూ కాంగ్రెస్ నుండి నేటి రాహుల్ కాంగ్రెస్ వరకు బీసీలకు అన్యాయమే జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ పుట్టుక నుండి నేటి వరకు పార్టీ జాతీయ అధ్యక్షుడుగాని, ప్రధానమంత్రిగా గాని, బీసీలకు అవకాశం కల్పించలే. కర్ణాటక సిద్ధిరామయ్య తొలగించడంతోనే దేశంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమవుతుందని అన్నారు.




## ఫైనాన్షియర్లు నన్ను వేధించినట్లు ఇతరులను వేధించొద్దు"

**భార్య, ఇద్దరు పిల్లలను హతమార్చి తాను ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి**

**ఫైనాన్సియర్ల వేధింపులే కారణమంటూ వాట్సాప్ స్టేటస్**

**వనపర్తి: పెన్ పవర్:** ఖిల్లా ఘనపురం మండల సల్కిలాపురం గ్రామ శివారులోని 52 ఎకరాల మామిడితోటను గత ఆరేళ్లుగా లీజుకు తీసుకుంటున్న మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూరు గ్రామానికి చెందిన గంగల నర్సింహులు(40) మామిడి తోట సాగు రుణం తీసుకున్నాడు. ఆరేళ్లుగా చేసిన రూ.60 లక్షల అప్పు, వడ్డీతో సహా రూ.1.20 కోట్లకు చేరగా, ఊర్లో ఉన్న ఇంటిపై రుణం తీసుకుని కొంత అప్పు తీర్చాడు. మిగతా అప్పు తీర్చాలని ఫైనాన్షియర్లు వేధిస్తున్నారని, ఇంటికి నోటీస్ అంటించి బంగారం తీసుకెళ్లారని, తనను వేధించినట్లు ఇంకెవరినీ వేధించొద్దని వాట్సాప్ స్టేటస్ పెట్టాడు. వరుసకు అల్లుడైన వ్యక్తికి ఫోన్ చేసి భార్య ఎల్లమ్మ(33)ను ఉరి వేసి చంపేశానని, పిల్లలు(సాయినిహాల్(15), సాహితీశ్రీ(12))లను సంపులో పడేశానని, తాను కూడా చనిపోతున్నానని చెప్పాడు. ఉదయం మామిడి తోటకు వచ్చి చూడగా, విగత జీవులుగా పడి ఉన్న కుటుంబాన్ని చూసి బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు నర్సింహులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్యాయంగా బీఆర్ఎస్ నేతలను జైలుకు పంపించారు

**హైదరాబాద్ పెన్ పవర్:** బెల్ట్ షాపులు వద్దని పోరాడిన బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా జైలుకు పంపించారు. స్టేషన్ బెయిల్ వచ్చే సెక్షన్ల ప్రకారం కేసులు పెట్టినా కావాలనే అర్ధరాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టి జైలుకు పంపించారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పోలీస్ అధికారుల మీద చర్యలు తీసుకునే వరకు పోరాడతామని అన్నారు.

## సిరిపూర్లో చిరుత సంచారం

**నిజామాబాద్: పెన్ పవర్:** నిజామాబాద్ జిల్లా సిరిపూర్ లో చిరుత సంచారం కలకలం రేపింది. రాత్రి సమయంలో గ్రామంలోకి చిరుత వచ్చింది. పశువులను తినడానికి వచ్చిన చిరుత కుక్కలు గట్టిగా అరవడంతో పారిపో యింది. సీసీటీవీ ఫుటేజ్లో చిరుత కనిపించడంతో భయాందోళనలో గ్రామస్తులు వున్నారు. స్థానికుల పిర్యాదు తో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమైయారు.

## ఫ్యూచర్ సిటీ దేశానికి ఆదర్శం కానుంది: మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్: పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.

## ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని పేదల నుండి రూ.20 కోట్లు కాజేసిన తెలంగాణ బీజేపీ నాయకుడు

**డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ భూమిలో పట్టాలు చేయించిన వైనం**

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ -- మేడ్చల్ జిల్లా చెంగిచర్ల గ్రామంలోని సర్వే నంబర్ 58లో 1500 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని హిమాయత్నగర్ డివిజన్ విఠల్ వాడికి చెందిన బీజేపీ సెంట్రల్ జిల్లా సెక్రటరీ రూ.20 కోట్లు వసూలు చేసిన భాగోతం బయటపడింది. 60 గజాల స్థలం ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుండి రూ.60 వేల నుండి రూ.3 లక్షలు వసూలు చేసి పట్టాలు కూడా సదరు బీజేపీ నాయకుడు ఇచ్చాడు. అయితే పట్టాలు తీసుకుని భూమి వద్దకు వెళ్లి చూడగా, అది ప్రభుత్వ భూమి అని తెలిసి భూ పరిపాలన కార్యాలయానికి వెళ్లి అడిగితే అవన్నీ నకిలీ పట్టాలని అధికారులు తేల్చారు. దీంతో సదరు బీజేపీ నాయకుడిని నిలదీసేందుకు వెళితే సీపీఐ వాళ్లు ఇచ్చారని చెప్పండి అంటూ బుకాయించాడని, డబ్బులు తిరిగి ఇవ్వమంటే దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరించాడని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీజేపీ నాయకుడిని కఠినంగా శిక్షించి, తమకు న్యాయం చేయాలని బాధితుల డిమాండ్ చేసారు.

## రేవంత్ ప్రభుత్వ పాలసీలు తుగ్లక్ పాలసీలు



**నిర్మల్ పెన్ పవర్:** రైతు గోస బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేఎల్పీ లీడర్ మహేష్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రైతులతో మాట్లాడారు.

ఇరవై రోజుల నుండి పట్టించుకోలేదు. ఈరోజు హడావుడిగా తరలిస్తున్నారు. ఒక్క క్వింటాకు 80 రూపాయల నుండి 100 రూపాయలు మేమే ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది.. హమాలికి 50 రూపాయలు, లారీకి 30 రూపాయలు ఇస్తేనే సంచులు తీసుకుపోతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మంత్రి మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదు అని రైతులు బీజేపీ నేతలకు వివరించారు.బీజేపీ వారు డ్రామా చేస్తున్నారని మంత్రులు విమర్శిస్తున్నారు కదా అని రైతుల వద్ద ప్రస్తావించిన ఈటల రాజేందర్.. దానికి రైతులు స్పందిస్తూ.. సీఎం మంత్రులకు "ఫుట్ బాల్" ఆట మీద ఉన్న ఆసక్తి రైతుల మీద, ధాన్యం కొనుగోళ్ల మీద లేదని రైతులు అన్నారు. కేంద్రం డబ్బులు ఇస్తున్నా వీరు మాత్రం కొనుగోళ్లు చేయలేక పోతున్నారు. మేమందరం మార్పు కోసం ఓటు వేసి సీఎంను మంత్రులను చేస్తే వీరు మాత్రం మమ్మల్ని పట్టించుకోవడంలేదని సత్యనారాయణ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పొక్కలు పడ్డ సంచులు ఇచ్చారు. పండిన ధాన్యం మొత్తం కొనడం లేదు. కొన్ని సెంటర్స్ లో అసలు కొనుగోళ్లకోసం ఏర్పాట్లు కూడా చేయలేదనీ బీజేపీ నేతల బృందంకు రైతులు తెలియజేసారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్న మీద పగబట్టి ఇంత మోసం చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నాలుగు రోజుల నుంచి మేము తిరుగుతున్నాము ఎక్కడికి వెళ్లినా ఒకటే వేదన ఒకటే దుఃఖం ఇంత శిక్ష ఈ ప్రభుత్వం ఆ మీద ఎందుకు వేస్తుందని రైతులు ఏడుస్తున్నారు. – మీరు వస్తున్నారని తెలియగానే బస్తాలు వస్తున్నాయి లారీలు వస్తున్నాయి.. మీరు తిరుగుతుంటే మాకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. వరి ధాన్యం మక్కలు తెల్ల జొన్నలు గోదాములకు చేరుకునేంతవరకు మీ యాత్ర ఆపవద్దు అని కోరుతున్నారు. – కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మూర్ఖంగా అనాలోచితంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని ఊహించలేదు. తెల్ల జొన్నలు ఎకరానికి 30 క్వింటాలు దిగుబడి వస్తే 10 క్వింటాలు మాత్రమే కొంటామని ప్రభుత్వం చెప్తుంది ఈ ప్రభుత్వానికి బుద్ధి జ్ఞానం ఉందా అని రైతులు అడుగుతున్నారని అన్నారు.

అసలు వ్యవసాయ పట్ల వీరికి అవగాహన ఉందా అని ప్రశ్నిస్తున్నారు. – మొక్కజొన్నలు 40 క్వింటాళ్లు దిగుబడి వస్తుంటే ఇరవై ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే కొంటామని ప్రభుత్వం ప్రకటిస్తే మిగిలిన మక్కలు ఎక్కడ అమ్ముకోవాలి. సన్ ఫ్లవర్ 5 వేలకు కొనే దిక్కులేదు.. నూనె గింజలు పండించండి అనే ప్రకటించావు కదా ఎందుకు కొనడం లేదని ప్రశ్నిస్తున్నాను. – బిడ్డా ఇదేనా నీ రైతు భరోసా.. – ఇదేనా నీ రైతు పాలసీ. కౌలు రైతులకు మార్కెట్ లో ధాన్యం అమ్ముకోవడానికి వీలు లేదు. భూమి యజమాని వచ్చి థంబ్ పెట్టాలి అంటున్నారు. ముంబైలో, దుబాయిలో, హైదరాబాద్ లో ఉన్న రైతు ఎలా వస్తాడు అనే సోయి ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నా. – నీ పాలసీలు తుగ్లక్ పాలసీలగా ఉన్నాయి. మెదడు లేని పాలసీలుగా ఉన్నాయి. ఇలాంటి పద్ధతులన్నీ పక్కనపెట్టి పండించిన ప్రతి గింజ కొంటానని ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. 2034 వరకు ఉంటానని అనుకుంటున్నావా బాబు.. నీకు కాలం దగ్గర పడిందని అన్నారు.

దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేయి ఎన్నికలకు రా నీ సంగతి ఏందో తెలుస్తుంది. – ఆ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తొమ్మిదిన్నర ఇల్లు పట్టింది కానీ నీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి మూడేళ్లలోనే తేలిందని రైతులు అంటున్నారు. – ఎంత పంట దిగుబడి వస్తుందని అంచనాలు లేవా ఆ మాత్రం బుద్ధి జ్ఞానం లేకుండా పనిచేస్తున్నారా. అంచనాలకు అనుగుణంగా బస్తాలు, హమాలీలు, లారీలు, గోదాములు ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయారు. – మేము రైతులకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి వస్తే రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు బిడ్డ రా ఇక్కడికి తెలుసుకుందాం – నీకు రైతుల దగ్గరికి వచ్చే ముఖం దమ్ము లేదు. – ప్రెస్ మీట్ లు మా మీద పెట్టడం కాదు బిడ్డ.. రైతుల దగ్గరికి వచ్చి మాట్లాడండి. రైతులను ఆదుకునే ప్రయత్నం చేయండి తప్ప ఎదురు దాడి మంచిది కాదు. – రైతులారా గమనించండి ఇలాంటి దద్దమ్మలను ఎన్నుకొని మనం బాధపడుతున్నాము. చివరి గింజ కొనే వరకు రైతులకు మేము అండగా ఉంటామని అన్నారు.

ఈ యాత్రలో బీజేపీ శాసనసభ పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, హరీష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి.. ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య అంజిరెడ్డి, ఖజఅ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చివరి గింజవరకు కొనుగోలు ఈ ప్రరభుత్వం రైతు పక్షపాతి

**యాదాద్రి భువనగిరి పెన్ పవర్:** భువనగిరి యాదాద్రి జిల్లా వంగపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఐ. టి పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రేవిన్యూ సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ లు సందర్శించారు తరువాత సమీపంలోని రామాజిపేట వద్ద ప్రభుత్వ గోదాములలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో భోనగిరి లోకసభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,శాసన సభ్యులు కుంభం అనిల్ రెడ్డి,వేముల వీరశం,పౌర సరఫరాల శాఖాకమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కలెక్టర్,డి.సి.పి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటాం ఆందోళన చెందకండి. ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని అన్నారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోంది. రాజకీయాల కోసమే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఉచ్చులో తెలంగాణా రైతాంగం చిక్కొద్దు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. 10097 వేల కోట్లు రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది. రబీ సీజన్లో ఇంతటి దిగుబడి రావడం సరికొత్త రికార్డ్ గా నమోదైంది. కొనుగోళ్లలోను రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త రికార్డ్ సృష్టిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగా అనుకూల విధానాల తోటే ఇంతటి దిగుబడి, కొనుగోళ్ళు జరుగుతున్నాయి. చివరి గింజవరకు కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది. ఇందులో ఎటువంటి అపోహలకు ఆస్కారమే లేదు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నాం. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. రైతాంగానికి నష్టం వాటిల్లే ఏ చర్యను ప్రభుత్వం సమర్ధించదని అన్నారు.

## కరీంనగర్ నగరంలో బాల్య వివాహాల చట్టాలపై అవగాహన

**కరీంనగర్ పెన్ పవర్:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ శివాజినగర్ అంగన్వాడీ కేంద్రం, అంబేద్కర్ భవన్ హాల్ లో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో – బాల్య వివాహ రహిత తెలంగాణ మహిళా థీమ్ తో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే ఆడపిల్లలకు కలిగే నష్టల గురుంచి తెలియజేసారు. ఇప్పుడు ఉన్న యువత సినిమాలు లో చూపించినదే ప్రేమ అనుకుని తల్లిదండ్రులను ఎదురించడం. ప్రేమ వివాహానికి ఒప్పుకోక పోతే లేచి పోయి పెళ్లి చేసుకొని ఎందరో అమ్మాయిలు వాళ్ళ జీవితాలను

నాశనం చేసుకున్నారాని అన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పాచుకొని వాటి సాధన కై కృషి చేయాలి అని అన్నారు. సీడీపీవో సబిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురుంచి చెప్పారు. బాల్య వివాహల కంప్లైంట్స్ 1098 కి కాల్ చేసి నేరుగా చెప్పా వచ్చు అన్నారు.మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ద చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా

ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. PHC లాలో మహిళలు హెల్త్ పరీక్షలు చటయువకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో 27డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ , ఆఎంం ంబజూవతీజఅంశీతీ ం రేణుక . వార్డ్ ఆఫీసర్ ్ప్తుఅతీబఝశ్రీ , జూ సునీత , అంగన్వాడీ టీచర్స్ ౯ూా, మహిళలు పెద్ద సంఖ్య లో హాజరు అయినారు

# ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో కారిడార్..

# 391 కిలోమీటర్ల నెట్‌వర్క్

**హైదరాబాద్, మే 28 పెన్ పవర్:**
హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రజా రవాణాను మెరుగుపరచడానికి, కాలుష్యాన్ని నివారించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మెట్రో రైలు వ్యవస్థను రికార్డు స్థాయిలో విస్తరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 122.6 కిలోమీటర్ల మేర రెండో దశ మెట్రో విస్తరణకు రూ.38,595 కోట్ల అంచనాలతో కేంద్రానికి డీపీఆర్ సమర్పించింది. మూడో దశలో 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో కారిడార్‌తో పాటు, శంషాబాద్ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను నిర్మించనున్నారు. దీనివల్ల హైదరాబాద్‌లో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 391 కిలోమీటర్లకు చేరనుంది. హైదరాబాద్ మహానగర కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త మెగా మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. నగరంలో నానాటికీ పెరిగిపోతున్న కాలుష్య నివారణే ధ్యేయంగా పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, మెట్రో నెట్‌వర్క్‌ను ఊహించని రీతిలో విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ దాదాపు 40 లక్షల మంది ప్రయాణికులు మెట్రో ద్వారా ప్రయాణిస్తున్న తరహాలోనే.. హైదరాబాద్ క్యూర్ పరిధిలోని అన్ని వైపులా అద్భుతమైన మెట్రో కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఉన్నతాధికారులు ఉమ్మడిగా కసరత్తు చేస్తూ చారిత్రాత్మక ప్రతిపాదనలను రూపొందించారు. ఇందులో భాగంగా.. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించింది. మొత్తం 122.6 కిలోమీటర్ల మేర సాగే ఈ రెండో దశ విస్తరణను రూ.38,595 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధుల భాగస్వామ్యంతో జాయింట్ వెంచర్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. రెండో దశలో ప్రధానంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, రాయదుర్గం నుంచి కోకాపేట నియోపొలిస్ వరకు 11.6 కి.మీ., ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ., మియాపూర్



నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కి.మీ., ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ., జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ., జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. మెట్రో లైన్లను విస్తరించనున్నారు. మరోవైపు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' వరకు 39.6 కిలోమీటర్ల మేర సాగే సరికొత్త మార్గాన్ని రూ.7,168 కోట్ల అంచనా వ్యయంతో రెండో దశ కింద ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే.. ఈ మార్గాన్ని మూడో ప్రాజెక్టుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్రం నుంచి రెండో దశకు ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభించడంతో పాటు, మూడో దశ ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి స్థాయి డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులు నిశ్చయించారు. ఈ మూడో దశలోనే అత్యంత కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టును కూడా చేర్చారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రెండో దశలో ప్రతిపాదించిన మెట్రో లైన్లు అన్నీ కూడా దాదాపుగా ఓఆర్ఆర్ సరిహద్దులకు సమీపంలోనే ముగుస్తాయి. ఢిల్లీ మెట్రో లూప్ తరహాలో ఈ ప్రాంతాలన్నింటినీ అనుసంధానిస్తూ ఓఆర్ఆర్ చుట్టూ 160 కిలోమీటర్ల మేర ప్రత్యేక మెట్రో కారిడార్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, చౌటుప్పల్, మేడ్చల్, శామీర్‌పేట్, శంషాబాద్, తుక్కుగూడ, ఘట్‌కేసర్ వంటి శివారు ప్రాంతాల నుండి ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ప్రతిరోజూ లక్షలాది మంది నగరంలోకి వస్తున్నారు. దీనివల్ల పగటిపూట విపరీతంగా వాహనాల రద్దీ పెరిగి తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రయాణ సమయం వృధా అవ్వడంతో పాటు ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా మెట్రో కనెక్టివిటీ ఒక్కటే మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని కారిడార్లు కలిపి హైదరాబాద్ మహానగరంలో మొత్తం 391 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# పంచాయితీలకు నిధుల వరదేనా

**మెదక్, మే 28 పెన్ పవర్:**
గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలంగా ఉంటేనే దేశం బాగుంటుంది. ఎందుకంటే మన దేశానికి పల్లెలే పట్టు కొమ్మలు కాబట్టి. దురదృష్టవశాత్తు గ్రామీణ ప్రాంతాలను ఇప్పటికి ప్రభుత్వాలు కేవలం ఆదాయం వచ్చే వనరులుగానే చూస్తున్నాయి. ఆదాయాన్ని తీసుకొని అంతంతమాత్రంగా కేటాయింపులు జరుపుతూ.. అభివృద్ధి విషయంలో శీత కన్ను ప్రదర్శిస్తున్నాయి. అందువల్లే గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోతున్నాయి. తెలంగాణలో గడచిన పది సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీలపై భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం విపరీతమైన పెత్తనం సాగించింది. కేంద్ర ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు వెళ్లకుండా అడ్డుకట్ట వేసింది. దీంతో పంచాయతీలలో బకాయిలు పేరుకుపోయాయి. పంచాయతీల మీద ట్రాక్టర్లు.. ఇతర ఖర్చులను వేయడంతో.. బకాయిలు గుదిబండ లాగా మారిపోయాయి. దీంతో కనీసం పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వచ్చే ఆదాయం మీద హక్కు లేకుండా పోయింది. ఫలితంగా ఎప్పుడో ఒకసారి
కార్మికులకు వేతనాలు ఇస్తున్న దుస్థితి ఏర్పడింది. బకాయిలు పెరిగిపోవడం.. ఆర్థిక వృద్ధి లేకపోవడంతో పంచాయతీలు తీవ్రంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి స్థితిలో తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీరాజ్ చరిత్రలోనే సరికొత్త విధానాలకు శ్రీకారం చుట్టారు. ఇకపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీ బ్యాంకు ఖాతాలలో వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఖజానా లో వేసి తీసుకునే పద్ధతి ఉండదు. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తున్నారు. పంచాయతీలలో పనిచేసే సిబ్బందికి ఒకటవ తేదీన వేతనాలు వస్తాయి. రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయంవల్ల పంచాయతీలలో పనిచేస్తున్న యాభై వేల మందికి ఊరట లభిస్తుంది. ఇకపై ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతినెల 50 కోట్ల వరకు పంచాయతీలకు వెళ్తాయి. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థలను మొత్తంనిర్వీర్యం చేసేందుకు ట్రెజరీ విధానాన్ని తీసుకొచ్చింది. దీనిని మార్చేందుకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 70 (3) ని పూర్తిగా సవరించారు. దీనివల్ల ట్రెజరీలో పంచాయతీ ఆదాయాన్ని
వేయాల్సిన అవసరం లేదు. పంచాయతీల పేరు మీద ఉన్న బ్యాంకు ఖాతాలో వేసి తీసుకోవచ్చు. వేతనాలు.. ఇతర చెల్లింపులకు వాడుకోవచ్చు. అయితే ఇవన్నీ కూడా ఆడిట్ పరిధిలో ఉంటాయి. ప్రతి పైసా
కూడా జాగ్రత్తగా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. మరోవైపు కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదు. కేంద్రం ఇచ్చే నిధులు మొత్తం నేరుగా పంచాయతీలకేమంజూరు చేస్తుంది. ప్రభుత్వం కూడా తన వాటాగా డబ్బులు ఇస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థలు బలోపేతమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీలలో పనిచేసే కార్మికులకు అంతంత మాత్రం గానేవేతనాలు ఉంటాయి. ఆ వేతనాలు పకడ్బందీగా వస్తేనే వారి అవసరాలు తీరుతాయి. ఆ విషయాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ చట్టంలో పూర్తిగా మార్పులు తీసుకొచ్చారు. దీనివల్ల ఉద్యోగులకువేతనాలు మాత్రమే కాదు.. పంచాయతీ కూడా ఆర్థికంగా బలోపేతం అవుతాయి. అతి త్వరలోనే నూతన విధి విధానాలు అమలవుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# కాంగ్రెస్ లో ఇంటిదొంగలు...

**హైదరాబాద్, మే 28 పెన్ పవర్:**
ఇది కొత్తేమీ కాదు. కాంగ్రెస్ పార్టీలో అనాదిగా వస్తున్న సంప్రదాయమే. అందరికీ తెలిసినట్టుగానే ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. ఒకరి పొడ ఒకరికి గిట్టదు. ఒకరు ఎదిగితే ఇంకొకరుతట్టుకోలేరు. స్థూలంగా చెప్పాలంటే పరమపద సోపానం అనేది కాంగ్రెస్ పార్టీలో అణువణువు కనిపిస్తూనే ఉంటుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొత్తగా మారిందిలేదు. కొత్తగా ఆ పార్టీలో అలవడిన క్రమశిక్షణ కూడా లేదు. ఇటీవల పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మీద బిగ్ టివి ఛానల్ లో వ్యతిరేక కథనాలు ప్రసారమయ్యాయి. ఈ ఛానల్ ముఖ్యమంత్రి కి
అత్యంత దగ్గరగా ఉన్న వ్యక్తులదని తేలింది. కాంగ్రెస్ పార్టీకి బిగ్ టివి మొదటినుంచి కూడా సపోర్ట్ చేసుకుంటూ వస్తోంది. ఒక్క నెగిటివ్ స్టోరీ కూడా అందులో పబ్లిష్ కాలేదు. పబ్లిష్ అయ్యే అవకాశం కూడాలేదు. అయితే ఉన్నట్టుండి ఆ ఛానల్ లో మహేష్ కుమార్ గౌడ్ మీద నెగిటివ్ స్టోరీలు టెలికాస్ట్ కావడం నిజంగానే సంచలనం కలిగించింది. మహేష్ కుమార్ గౌడ్ వ్యవహార శైలి మీద బిగ్ టీవీ అలాంటి స్టోరీలు
టెలికాస్ట్ చేయడం నిజంగానే ఒక రకమైన దిగ్భ్రాంతిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్ కు.. బిగ్ టి వి యాజమాన్యానికి ఎక్కడ తేడా వచ్చిందో అర్థం కావడం లేదు.. తెర వెనుక ఎలాంటి వివాదాలున్నా సరే.. తెర ముందు ఇలా బిగ్ టీవీ చేస్తుందని ఎవరూ అంచనా వేయలేదు. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్ వర్సెస్ బిగ్ టివి యాజమాన్యానికి పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇది ఎక్కడ దాకా వెళు తుంది.. ఎంత దాకా దారి తీస్తుందనేది చూడాల్సి ఉంది. ఆమధ్య భట్టి విక్రమార్క మీద ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ తన కొత్త పలుకులో బొగ్గు గనుల కేటాయింపు గురించి
సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై విక్రమార్క తెర ముందుకు వచ్చారు. ఆయన కూడా తనదైన స్టైల్ లో రాధాకృష్ణ మీద విమర్శలు చేశారు. దీనికంటే ముందు ఎన్టీవీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఒక
కలెక్టర్ మధ్య సంబంధం ఉన్నట్టు న్యూస్ టెలికాస్ట్ అయింది. దాని మీద ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రస్థాయిలో మండిపడింది..కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ఆ ఛానల్ ఆ స్థాయిలో నెగిటివ్ స్టోరీ పబ్లిష్‌చేయడానికి బొగ్గు గనుల కేటాయింపు ప్రధాన కారణమని ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ సరికొత్త బాంబు పేల్చారు.. ఎన్ టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి అల్లుడు.. భట్టి విక్రమార్క కలిసి మైనింగ్ వ్యవహారంచేస్తున్నారని.. దానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుపడుతున్నారని.. అందువల్లే ఆయన మీద ఎన్టీవీలో స్టోరీ పబ్లిష్ చేసినట్టు రాధాకృష్ణ చెప్పుకొచ్చారు. వాస్తవానికి మీడియా వాస్తవాలను మాత్రమే ప్రసారంచేస్తే ఇంత చర్చ ఉండేది కాదు. మీడియా అనేది రాజకీయ పార్టీకి తొత్తుగా మారిపోయిన తర్వాత.. కేవలం రివేంజ్ తీర్చుకునే వ్యవస్థ గానే అది రూపాంతరం చెందింది. గతంలో భారత రాష్ట్ర సమితిఅధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మీడియా కాస్త హద్దుల్లో ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా వ్యక్తిగత దాడులకు మాత్రమే ఉపకరించే వ్యవస్థగాదిగజారిపోయింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్ద వ్యక్తుల చేతుల్లో పరోక్షంగా కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి. అవి ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ మరింతదారుణంగా అభాస పాలవుతోంది. ఫలితంగా పదేళ్లపాటు అధికారం కోసం ఎదురుచూసిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉన్న అధికారాన్ని నిలబెట్టుకునే పరిస్థితి కూడా కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు
అంటున్నారు. ఒకరికి తెలియకుండా మరొకరు మీడియాకు లీకులు ఇచ్చుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ పరువు బజారున పడుతోందని.. అపార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంతటిదుస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీకి ఒక లాభదాయకమైన అంశం చోటు చేసుకుంటున్నది. అదేంటంటే క్షేత్రస్థాయిలో భారత రాష్ట్ర సమితి బలంగా లేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి కాస్తలో కాస్త బెటర్ పొజిషన్‌కనిపిస్తోంది. ఒకవేళ భారత రాష్ట్ర సమితి గనుక బలంగా ఉండి ఉంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి వేరే విధంగా ఉండేది. ఇప్పటికైనా ఆ నాయకులు మారాలని.. సమిష్టిగా పార్టీ విజయం కోసం కృషి చేయాలనికార్యకర్తలు కోరుతున్నారు.

# కేటీఆర్ వ్యూహాత్మక మౌనమా



**హైదరాబాద్, మే 28, పెన్ పవర్:** ఎమ్మెల్యేగా.. ఎంపీగా.. కేంద్ర మంత్రిగా.. ఉద్యమ నాయకుడిగా.. ముఖ్యమంత్రిగా.. ప్రతిపక్ష నాయకుడిగా.. ఇలా అనేక పాత్రలను పోషించారు కేసీఆర్. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో కేసీఆర్ ఎన్నోఆటుపోట్లను చవిచూశారు. ఉద్యమ సమయంలో అనేక రకాల విమర్శలు ఎదుర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించారు.. 2023 ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలోఆయన ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగుతున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఆశించిన స్థాయిలో స్థానాలు లభించకపోయినప్పటికీ.. క్షేత్రస్థాయిలోపార్టీ కార్యకర్తల్లో నమ్మకం కోల్పోకుండా ఉండేందుకు కేసీఆర్ అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. పార్టీ 25 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇటీవల జగిత్యాల సభలో సూపర్ స్పీచ్ తోఆకట్టుకున్నారు. పార్టీకి మళ్ళీ జవసత్వాలు అందించేందుకు కెసిఆర్ కృషి చేస్తున్నారు. అంతేకాదు ఇప్పుడు పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదును కూడా ప్రారంభించారు. ఇప్పటికే అన్ని జిల్లాలబాధ్యులతో కేసీఆర్ మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎక్కువ శాతం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితం అవుతారు. ఆయనకువ్యవసాయం అంటే చాలా ఇష్టం. పైగా గజ్వేల్ ప్రాంతంలో ఆయనకు విస్తారమైన వ్యవసాయ క్షేత్రం ఉంది. అందులో ధాన్యం పంటలు.. వాణిజ్యం పంటలు అన్ని పండుతాయి. క్యాప్సికం.. ముల్లంగి.. స్ట్రాబెరీ..ఇంకా రకరకాల పంటలు అందులో సాగు చేస్తూ ఉంటారు. ప్రస్తుతం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో వరి కోతలు సాగుతున్నాయి. దీనికి సంబంధించి వరి కోతకు వచ్చిన హార్వెస్టర్ డ్రైవర్ ఒక వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. కెసిఆర్ ఫామ్ హౌస్ లో వరికోస్తున్నామంటూ అతడు ఒక వీడియో తీసి పోస్ట్ చేశాడు. అది కాస్త సోషల్ మీడియాలో విపరీతంగా సర్కులేట్ అవుతోంది. చివరికి కేసీఆర్ ఫామ్‌హౌస్ లో వరి కోస్తున్న వీడియో కూడా ఈ తీరుగా సంచలనం సృష్టిస్తోందంటే మాటలు కాదని నెటిజన్లు అంటున్నారు.

**లైన్ దాటేస్తున్న కేటీఆర్**

కేటీఆర్ మాట్లాడుతున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటారు. కానీ ఇటీవల ఆయన లైన్ తప్పినట్టు కనిపిస్తోంది. ఆ మధ్య వరంగల్ లో ఒక సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ.. కొద్దిరోజుల్లో ఆయన కూర్చున్న కూర్చుని లాగి పడ దెంలిలిలి తే అని అన్నారు. ఇది ఎంత సంచలనం కావాలో అంత సంచలనమైంది. దీంతో కేటీఆర్ మీద ఉన్న అభిప్రాయం కాస్త చాలామందిలో తగ్గిపోయింది. ఇప్పుడిక కేటీఆర్ హైదరాబాదులో జరిగిన ఓ మీటింగ్లో తన తండ్రి పార్టీని నిలబెట్టడానికి పడిన కష్టాన్ని వివరించే క్రమంలో.. ఒకప్పుడు కెసిఆర్ పరిస్థితి పార్టీని పెట్టినప్పుడు "గాలి వానలో.. వాన నీటిలో" అన్నట్టుగా ఉండేదని వ్యాఖ్యానించారు. దీని ముందు ఏం జరిగింది.. దీని తర్వాత ఏం జరిగింది అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే కెసిఆర్ మీద కేటీఆర్ ఒక్క నెగిటివ్ వర్క్ మాట్లాడినా సరే అది వేరే విధంగా వెళుతూ ఉంటుంది. వాడుకునే వాళ్ళు దానిని 100 విధాలుగా ఉపయోగించుకుంటారు. అందువల్ల కేటీఆర్ లాంటి నాయకులు మాట్లాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేటి సోషల్ మీడియా కాలంలో బురద చల్లడమే అసలు సిసలైన రాజకీయం లాగా నడుస్తోంది. అలాంటప్పుడు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే ఏదైనా విషయాలు చెబుతున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. షుగర్ కొటెడ్ మందులాగా జనాల్లోకి ఎక్కించాలి. లేకపోతే ఇదిగో ఇలా అభాసుపాలు కావాల్సి వస్తుంది. కేటీఆర్ కావాలని అలా అన్నప్పుడు.. కాంగ్రెస్ నాయకులు లేదా బీజేపీ నాయకులు తమకు అనుకూలంగా ఆయన మాట్లాడినా మాటలను మార్చుకుంటారు. అంతేకాదు తమకు నచ్చినట్టుగా వాడుకుంటారు.

## తెలంగాణలో ఆంధ్రా ఆటలు సాగావు

**హైదరాబాద్: పెన్ పవర్:** పవన్ కళ్యాణ్, చంద్రబాబులకు సిగ్గు శరం ఉంటే హైదరాబాద్ వదిలి అమరావతికి వెళ్లిపోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామ్యెల్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్ట్ చేసేందుకు ఆంధ్రా పోలీసులు వస్తారా? ఇంకెక్కడి ఆంధ్రా.. గల్లా పట్టి నూకితే ఎప్పుడో పారిపోయారనిఅన్నారు. మీ అయ్య జాగీరు ఉందా హైదరాబాద్లో? ఇక్కడ ఎందుకు ఉంటున్నారు? బతకమని వదిలేస్తే తెలంగాణను ఆగం చేద్దాం అని చూస్తావా చంద్రబాబు? నీ ఏడుపు ఏదో అమరావతిలో ఏడువు, లేకపోతే కుప్పంలో ఏడువు..అంతేకాని మా దగ్గర నీ ఆటలు సాగవని అన్నారు.

## రెండు బస్సులు ఢీ..ఒకరు మృతి

**మహబూబ్నగర్: పెన్ పవర్:** జడ్చర్ల వద్ద 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఒక డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతదేహం మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తిరుపతికి చెందిన అశోక్ రెడ్డి గా గుర్తించారు.

## బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్: పెన్ పవర్:** బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి. జానకి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జిల్లాలోని అన్ని ఈద్గా ప్రాంగణాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగను సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.
బందోబస్త్ లో అదనపు ఎస్పి చీదీ రత్నం,ా= అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఋా వెంకటేశ్వర్లు, ఐజ=దీ ఋా రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ాదీ ఇన్స్పెక్టర్ మోతిరాం, జజూ అఅంజూవఘ్శీతీ కృష్ణా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్: పెన్ పవర్:** బక్రీద్ పండుగను పురస్కరించుకొని హన్మకొండలోని బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ గురువారం సందర్శించి పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రార్థనలు సజావుగా జరిగేందుకు అధికారులు చేపట్టినచర్యలపై సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, హన్మకొండ నర్సింహారావు అడిగి తెలుసుకున్నారు.

## వ్యక్తిపై దుండగుల దాడి

**జనగామ: పెన్ పవర్:** పాలకుర్తి మండలం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో, శాతాపురం గ్రామనికి చెందిన తీగల ధర్మారావు పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర రక్తస్రావానికి గురైన ధర్మారావును స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కడుపులో, వీపులో, చేయి పై కత్తిపోట్లు పొడిచిన గుర్తు తెలియని వ్యక్తులు. ధర్మారావు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పోలీసులు దుండగుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

# పెద్ది ప్రాబ్లమ్ సాల్వ్‌డ్..

**హైదరాబాద్, మే 28, పెన్ పవర్: :** కొంతకాలం గా టాలీవుడ్ లో జరుగుతున్న వివాదాన్ని మన కళ్లారా చూస్తూనే ఉన్నాం. ఎక్సిభిటర్స్ మాకు కమీషన్ బేసిస్ మీద సినిమాలను రన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని , అది 'పెద్ది' నుండే మొదలు అవ్వాలని పెద్ద ఎత్తున హల్చల్ చేశారు. కానీ నిర్మాతలు అందుకు ఒప్పుకోలేదు. 'పెద్ది' విషయం లో ఇప్పటి వరకు విధానం ఆలోచించే అవకాశం రాలేదని , చర్చల ద్వారా , కొన్ని కండీషన్స్ ని వాళ్ళు ఒప్పుకుంటూనే మేము కమీషన్ బేసిస్ మీద ఈ చిత్రాన్ని రన్ చేయడానికి ఒప్పుకుంటామని నిర్మాతలు తేల్చి చెప్పారు. దీనిపై కొన్ని రోజులు వివాదం నడుస్తూనే ఉన్నింది. అయితే రీసెంట్ గానేఎక్సిభిటర్లు మెగాస్టార్ చిరంజీవి ని కలవడం , అదే విధంగా నిర్మాతలు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవడం తో ఈ సమస్యకు ఒక పరిష్కారం దొరికింది.'పెద్ది' చిత్రాన్ని రెంటల్ బేసిస్ మీద నడిపేందుకు ఎక్సిభిటర్లు ఒప్పుకున్నారు. కానీ ఒకవేళ తెలంగాణ లో టికెట్ రేట్స్ హైక్స్ కి ప్రభుత్వం అనుమతిస్తే , అందులో నుండి వచ్చే కలెక్షన్స్ లో 7.5 వాటా మాకు ఇవ్వాలని ఎక్సిభిటర్లు షరత్తుపెట్టడం , అందుకు నిర్మాతలు కూడా ఒప్పుకోవడం తో , వివాదం ఇక్కడితో ముగిసింది. దీంతో జూన్ 4 న తెలంగాణ లో ఒకవేళ టికెట్ రేట్స్ పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తే , ఈ చిత్రం కమీషన్‌బేసిస్ మీదనే రన్ అయ్యే అవకాశాలు ఉంటాయి. లేదంటే రెంటల్ బేసిస్ మీదనే రన్ అవుతాయి. దిల్ రాజు బృందం కూడా 7.5 శాతం కమీషన్ కి ఒప్పుకోవడం , ఎలాగో దిల్ రాజు ప్రభుత్వం లో ఉన్నాడుకాబట్టి , టికెట్ హైక్స్ కి ఎలాంటి అడ్డంకి పెట్టే అవకాశం లేకపోవడం తో , కచ్చితంగా ఈ చిత్రానికి టికెట్ హైక్స్ వస్తుందని అంటున్నారు విశ్లేషకులు.దీంతో ప్రస్తుతానికి 'పెద్ది' ముందు ఉన్నటువంటిచిక్కుముడులు తెరపడినట్టే అయ్యింది. మరి రాబోయే రోజుల్లో ఇంకా ఏమైనా ట్విస్టులు రాబోతున్నాయా లేదా అనేది చూడాలి. ఇకపోతే ఈ సినిమాకు జూన్ 3 న ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూప్రీమియర్ షోస్ ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీమియర్ షోస్ టికెట్ రేట్స్ 600 రూపాయిల వరకు ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లో ఈ ప్రీమియర్ షోస్ తోపాటుగా, రోజుకి 5 షోస్ ప్రదర్శించేందుకు అనుమతి ఇవ్వనుంది కూటమి సర్కార్. ఇక మొదటి రోజు ఓపెనింగ్ వసూళ్లు ఏ రేంజ్ లో ఉండబోతున్నాయి చూడాలి.

# తెలంగాణలో భారీగా తగ్గనున్న టెక్స్ట్ బుక్స్

**హైదరాబాద్, మే 28 పెన్ పవర్:** 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు భారీ ఊరటను ఇచ్చే వార్త వచ్చింది. విద్యార్థుల పుస్తకాల ధరలు భారీగా తగ్గడం విశేషం. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్ లభించింది. గరిష్ఠంగా 20 శాతం వరకు ధరలు తగ్గడంతో విద్యార్థులు ఆనందంగా ఫీల్ అవుతున్నారు. ఒకవైపు యుద్ధం కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ.. పుస్తకాల ధరలు తగ్గడం గమనార్హం. అయితే ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం కొన్ని రోజుల క్రితం పుస్తకాల ప్రింటింగ్ కోసం.. టెండర్లను పిలిచింది. ఈ టెండర్లలో 3 ప్రింటింగ్ సంస్థలు గతం కంటే 20 శాతం తక్కువగా కోట్ చేయడంతో పుస్తకాల ధరలు దిగి వచ్చాయి.గతంలో ఒక్కో పేజీ ప్రింటింగ్ ధర 54 పైసలు ఉండగా.. అది ప్రస్తుతం 44.50 పైసలకు దిగి వచ్చింది. ఉదాహరణకు 1వ తరగతిలోని 3 పుస్తకాలు కలిపి గతేడాది రూ.247లు కాగా.. ఈసారి రూ.209కి తగ్గాయి. ఇఖ 10వ తరగతిలోని మొత్తం 8 పుస్తకాల ధర గత విద్యా సంవత్సరంలో రూ.1,078 ఉండగా ఈసారి రూ.900కి తగ్గింది. అంటే.. ఒక్క టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఈ ఏడాది రూ.178 ఆదా అయ్యాయి. జూన్ 5వ తేదీ నుంచి కొత్త పుస్తకాలు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి.మరోవైపు.. పుస్తకాల ధరలు తగ్గినంత మాత్రాన.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రింటింగ్‌లో, బైండింగ్‌లో ఎలాంటి రాజీ లేకుండా.. మెరుగైన క్వాలిటీతో లామినేటెడ్ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇక.. వరుసగా 4వ ఏడాది కూడా పాఠ్యపుస్తకాల ధరలు తగ్గడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం తప్పింది. 2023-24 అకడమిక్ ఇయర్‌లో 10వ తరగతి విద్యార్థుల పుస్తకాల కోసం రూ.1,482 ఖర్చు కాగా.. 2025-26లో అది రూ.1,078కు దిగి వచ్చింది. తాజా తగ్గింపుతో ఈ ఏడాది టెన్త్ టెక్స్ట్ బుక్స్ సెట్ ధర రూ.900కు తగ్గింది.అదే విధంగా 9వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.927 నుంచి రూ.776కు (రూ.151) తగ్గింది. 8వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.825నుంచి రూ.690కి (రూ.135) తగ్గాయి. ప్రైమరీ క్లాసులకు కూడా ఒక్కో సెట్‌పై రూ.35 నుంచి రూ.60 వరకు ధరలు తగ్గాయి. ఇక సబ్జెక్టుల వారీగా పుస్తకాల ధర తగ్గింపు చూస్తే.. టెన్త్ మ్యాథ్స్ టెక్స్ట్‌బుక్ ధర గతంలో రూ.225 ఉండగా.. ఇప్పుడు రూ.187కు తగ్గింది. సోషల్ పుస్తకం రూ.192 నుంచి రూ.160కి తగ్గింది. 9వ తరగతి మ్యాథ్స్ బుక్ రూ.201 నుంచి రూ.167కు.. 8వ తరగతిమ్యాథ్స్ రూ.205 నుంచి రూ.171కి తగ్గిందిఅయితే గతం కంటే ఇప్పుడు.. ముడి సరుకుల ధరలు 20 శాతం పెరిగినప్పటికీ.. పబ్లిషర్లు మాత్రం గతేడాది కంటే తక్కువ ధరకే పుస్తకాలనుముద్రించేందుకు ముందుకు రావడం గమనార్హం. గతేడాది ఎల్1 గా నిలిచిన ఆర్కబర్డ్ సంస్థ పేజీకి 54 పైసలు కోట్ చేయగా.. ఈ ఏడాది నవతెలంగాణ ప్రింటర్స్, డీకే పబ్లికేషన్స్, సూపర్ ప్రింటర్స్ సంస్థలు కేవలం 44.50 పైసలకే పుస్తకాలను ప్రింట్ చేస్తామని ప్రకటించి.. ఎల్-1గా నిలిచాయి.

# పొలాల్లో శాటిలైట్ నిఘా

**నిజామాబాద్, మే 28 పెన్ పవర్:**

తెలంగాణలో పెరుగుతున్న పంట వ్యర్థాల దహనం ఘటనలు, ప్రాణ నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. కూలీల కొరత, పశువుల సంఖ్య తగ్గడం వల్ల రైతులు వ్యర్థాలనుతగులబెడుతుండటంతో భూపాలపల్లి, నిర్మల్, హనుమకొండ జిల్లాల్లో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో శాటిలైట్ నిఘా ద్వారా పంట వ్యర్థాలు తగులబెట్టేవారిని గుర్తించి ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.2500 నుంచి రూ.15 వేల వరకు జరిమానాలతో పాటు, ఎయిర్ యాక్ట్ కింద మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇంతకాలం ఉత్తర భారతదేశానిని,ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రానికి పరిమితమనుకున్న పంట వ్యర్థాల దహనం ముప్పు ఇప్పుడు తెలంగాణను కూడా చుట్టుముడుతోంది. వరి, మక్కజొన్న సాగు తర్వాత మిగిలిపోయే వ్యర్థాలకు రైతులు నిప్పుపెడుతుండటం రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే కొత్త పర్యావరణ, ప్రాణ నష్టాల సవాలుగా మారుతోంది. ఇటీవలి కాలంలో పలు జిల్లాల్లో పంట వ్యర్థాలను తగులబెడుతూ పలువురు రైతులు ప్రాణాలు కోల్పోవడం,వందల క్వింటాళ్ల పంట నష్టం వాటిల్లడం పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్య తీవ్రరూపం దాల్చకముందే అడ్డుకట్ట వేసేందుకు సర్కార్ నడుం బిగించింది.గత కొద్ది నెలలుగారాష్ట్రంలో ఈ తరహా ఘటనలు గణనీయంగా పెరిగాయి. సాధారణంగా పంజాబ్ వంటి రాష్ట్రాల్లో తదుపరి పంటకు సమయం తక్కువగా ఉండటం వల్ల రైతులు వ్యర్థాలను తగులబెడతారు. అయితే తెలంగాణలోపరిస్థితి వేరు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల కొరత తీవ్రం కావడం, పశువుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. గతంలో ఎండు గడ్డిని పశువుల మేతగా ఉపయోగించేవారు, కానీ ఇప్పుడు పశువులు లేకపోవడంతో పొలాలను త్వరగా శుభ్రం చేసుకునేందుకు రైతులు సులభమైన మార్గంగా భావించి నిప్పు పెడుతున్నారు. ఇప్పటికే ఖమ్మం,హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ సమస్య తీవ్రమైంది. ఖమ్మం జిల్లా పాథర్లపాడులో ఇలా పెట్టిన మంటలు పక్క పొలాలకు వ్యాపించి వందల క్వింటాళ్ల దిగుబడి బూడిదైంది.పంట వ్యర్థాల దహనంకేవలం పర్యావరణానికే కాదు, రైతుల ప్రాణాలకూ ముప్పుగా మారింది. మే 24న భూపాలపల్లి జిల్లాలో చంద్రమౌళి అనే రైతు వ్యర్థాలను తగులబెడుతూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఆఘోరాన్ని కళ్లారా చూసిన ఆయన భార్య భాగ్యమ్మ గుండె ఆగి అక్కడికక్కడే మృతి చెందింది. మే 13న నిర్మల్ జిల్లాలో మంద గంగన్న అనే రైతు మక్కజొన్న వ్యర్థాలకు నిప్పు పెట్టగా.. ఆ మంటలు పక్కనేఉన్న వరి పొలానికి వ్యాపించాయి. వాటిని ఆర్పే క్రమంలో ఆయన కాలిబూడిదయ్యాడు. మే 10న హనుమకొండ జిల్లాలో జి. జయపాల్ రెడ్డి అనే వృద్ధ రైతు వ్యర్థాలకు నిప్పు పెడుతూ ప్రమాదవశాత్తుజారిపడి మంటల్లో కాలి ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఉదంతాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రైతులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట వ్యర్థాలదహనాన్ని కేంద్ర ప్రభుత్వం, పర్యావరణ సంస్థలు అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాయని ఇది గాలి నాణ్యతతో పాటు భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపైక్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఇకపై పొలాల్లో మంటలు పెట్టే రైతులను గుర్తించేందుకు శాటిలైట్ ఇమేజరీ ఉపయోగించబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.నిబంధనలు ఉల్లంఘిస్తే నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, ఎయిర్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే ఎన్జీటీ నిబంధనల ప్రకారం పర్యావరణ పరిహారం కింద జరిమానాలు విధిస్తారు. 2 ఎకరాలలోపు ఉన్న రైతులకు రూ2500, 2 నుంచి 5 ఎకరాల లోపు ఉన్నవారికి రూ5 వేలు, 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు ప్రతి ఘటనకు రూ15 వేల వరకు జరిమానా విధించనున్నారు.గ్రామాల్లో తక్షణమే అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

# 27 వానలు రాకముందే పూడికలు తీయండి

**మేడ్చల్: పెన్ పవర్:** సరూర్నగర్ చెరువు పూడికలు తీస్తామన్నారు. చెరువును సగం ఎండబెట్టారు. చెరువు ప్రక్షాళన చేస్తాము అని అన్నారు అధికారులు, ఎల్బీ కాంగ్రెస్ గొప్పలు చెప్పారు. కానీ ఏమీ చేయలేదని బీజేపీ నేతలు ఆరోపించారు, ఎండాకాలం ముగిసిపోయింది. వర్షాకాలం వచ్చేస్తోంది. ఇప్పటికీ డ్రైనేజీ నీళ్లు అలాగే ఉన్నాయి. పూడికలు కూడా పూర్తిగా తీయలేదు. రేపు భారీ వర్షాలు పడితే ఆ నీళ్లు ఎక్కడికి వెళ్తాయి..? మళ్లీ చెరువులోకే పంపిస్తారా అని ప్రశ్నించారు.

పూడికలు తీశాం" అని కాగితాల మీద పనులు చూపించి బిల్లులు డ్రా చేసుకోవడానికే ఈ డ్రామాలు చేస్తున్నారు. ప్రజల డబ్బుతో చేసే పనులు. ప్రజల ప్రాణాలను కాపాడాలి గానీ, ఫైళ్లలో ఫోటోలు పెట్టి కమీషన్లు కొట్టడానికి కాదు.

ఇప్పటికైనా అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొనాలి.ప్రజాధనాన్ని వృథా చేస్తూ, ప్రజల భద్రతను గాలికొదిలేస్తే ఒక రోజు ప్రజలే నిలదీస్తారు. జీతాలు తీసుకుంటే బాధ్యత కూడా తీసుకోండి. తక్షణమే నాళాలు, కుంటలు, చెరువులలో ఉన్న పూడికలను పూర్తిగా తొలగించండి. లేకపోతే నిర్లక్ష్యంతో జరిగే ప్రతి నష్టం... ప్రతి ప్రాణ హానికి బాధ్యత మీదేనని అన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఇజ్రాయెల్‌కు మద్దతిస్తే పాకిస్థాన్‌ను అంతమే.. లష్కరే తోయిబా ఉగ్రవాది హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు రోజురోజుకూ మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు, అలాగే అమెరికా-ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న విభేదాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఈ అంతర్జాతీయ సంక్షోభం కాస్తా ఇప్పుడు పాకిస్థాన్ అంతర్గత భద్రతను, ఆ దేశ ఉనికిని ప్రశ్నించే స్థాయికి చేరుకుంది. ఇజ్రాయెల్‌కు లేదా అమెరికా అనుకూల శక్తులకు పాకిస్థాన్ గనుక మద్దతు ఇస్తే ఆ దేశాన్ని పూర్తిగా అంతం చేస్తామంటూ అంతర్జాతీయ నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా కు చెందిన కీలక కమాండర్ సైఫుల్లా కసూరి ఘాటైన హెచ్చరికలు జారీ చేయడం ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



**పశ్చిమాసియా సంక్షోభం.. హార్ముజ్ జలసంధి దిగ్బంధం**

ఇటీవలి కాలంలో ఇరాన్, అమెరికా దేశాల మధ్య వ్యూహాత్మక ఉద్రిక్తతలు మునుపెన్నడూ లేనంతగా పెరిగాయి. అమెరికా సైనిక చర్యలు, దానికి ప్రతిగా ఇరాన్ క్షిపణి దాడులతో పశ్చిమాసియా ప్రాంతం ఒక అగ్నిగుండంలా మారింది. ఈ ఉద్రిక్తతల్లో భాగంగా ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన "హార్ముజ్ జలసంధి" ను ఇరాన్ మూసివేయడం అంతర్జాతీయ వాణిజ్యాన్ని కోలుకోలేని దెబ్బతీసింది.

ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. ఎనర్జీ సంక్షోభం ఎదుర్కొంటున్న అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆందోళనలో పడ్డాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో, ఇరాన్, అమెరికా దేశాల మధ్య సయోధ్య కుదిర్చి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు దౌత్య వర్గాల ద్వారా తెలుస్తోంది.

**పాక్ ఆర్మీ ప్రయత్నాలు.. ఉగ్రవాద సంస్థల అసహనం**

ప్రస్తుత సమాచారం ప్రకారం.. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ నేతృత్వంలో ఇరాన్-అమెరికా మధ్య సంధి చర్చల కోసం తెరవెనుక దౌత్యపరమైన ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వం అంతర్జాతీయంగా తనను తాను ఒక శాంతి స్థాపకుడిగా ప్రాజెక్ట్ చేసుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని చూస్తోంది. అయితే పాక్ ఆర్మీ తీసుకుంటున్న ఈ చొరవపై ఆ దేశంలోనే ఆశ్రయం పొందుతున్న ఉగ్రవాద సంస్థలు తీవ్ర అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి లొంగిపోయి పాకిస్థాన్ ఈ మధ్యవర్తిత్వ నాటకమాడుతోందని ఇది పరోక్షంగా ఇజ్రాయెల్ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని లష్కరే తోయిబా వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సైఫుల్లా కసూరి చేసిన వ్యాఖ్యలు పాక్ పాలకులకు నిద్రలేకుండా చేస్తున్నాయి.

**సైఫుల్లా కసూరి హెచ్చరిక**

"పాకిస్థాన్ పాలకులు అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసలుగా మారారు. అమెరికా ఒత్తిడికి తలవంచి, ఇస్లామిక్ శత్రువైన ఇజ్రాయెల్‌కు ప్రత్యక్షంగానో పరోక్షంగానో మద్దతు ఇస్తే పాకిస్థాన్ అనే దేశం పూర్తిగా నాశనమవుతుంది. ఇస్లామిక్ విలువలని పక్కనబెట్టి శత్రువులతో చేతులు కలిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని సైఫుల్లా కసూరిహెచ్చరించారు.

**ఎవరీ సైఫుల్లా కసూరి? భద్రతా దళాల అప్రమత్తత**

సైఫుల్లా కసూరి సాధారణ ఉగ్రవాది కాదు. ఐక్యరాజ్యసమితి చేత నిషేధించబడిన, ముంబై దాడుల సూత్రధారి అయిన లష్కరే తోయిబా అధినేత హాఫీజ్ సయీద్‌కు అత్యంత నమ్మకస్తుడు, కుడిభుజంగా ఇతడికి పేరుంది. భారత్‌కు వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద చర్యలకు ఇతడు వ్యూహరచన చేశాడు. ముఖ్యంగా గత ఏడాది జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఘోర ఉగ్రదాడి వెనుక కసూరియే ప్రధాన సూత్రధారి అని భారత నిఘా వర్గాల నివేదికలు స్పష్టం చేశాయి.

ఇలాంటి మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది నేరుగా పాకిస్థాన్ ఉనికిని ఉద్దేశించి హెచ్చరికలు చేయడంతో గ్లోబల్ సెక్యూరిటీ ఏజెన్సీలు ఈ పరిణామాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ సమాజం ముందు మంచి దేశంగా నిరూపించుకోవాలని పాక్ ప్రయత్నిస్తుంటే, మరోవైపు తాము పెంచి పోషించిన దేశీయ ఉగ్రవాద భస్మాసురులే ఇప్పుడు ఆ దేశ ఆర్మీని తమ తీవ్రవాద ఎజెండా వైపు నడిపించేందుకు ఒత్తిడి తెస్తున్నారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు**

పశ్చిమాసియా ఉద్రిక్తతలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ దేశాల ఆర్థిక, రాజకీయ సమీకరణాలను వేగంగా మార్చేస్తున్నాయి. చమురు రవాణా మార్గాలు దెబ్బతినడం వల్ల అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల గ్రూపింగ్‌ల మధ్య పాకిస్థాన్ లాంటి ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలు నలిగిపోతున్నాయి. సొంత గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అణచాలా లేక అంతర్జాతీయ ఒత్తిళ్లకు లొంగాలా అనే సందిగ్ధంలో పాక్ కొట్టుమిట్టాడుతోంది.

లష్కరే తోయిబా చేసిన ఈ తాజా సంచలన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం, అక్కడి ఆర్మీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. పాముకు పాలు పోసి పెంచితే అది చివరకు యజమానినే కరుస్తుందనే సామెత పాకిస్థాన్ ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది.

# ఈటెల, డీకేలలో ఎవరికి పదవి

**హైదరాబాద్, మే 28 పెన్ పవర్:**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం త్వరలోనే భారీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ బీజేపీ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్రం నుంచి ఎవరికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కబోతోంది? ఎవరి పదవి ఊడనుంది? ఎవరికి కొత్త బాధ్యతలు రానున్నాయి? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తికర చర్చ సాగుతోంది.ప్రస్తుత సమీకరణాల ప్రకారం.. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ల పదవులకు ప్రస్తుతానికైతే ఎలాంటి ఢోకా లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. అయితే, వారి శాఖల్లో మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉంది. కేంద్రంలో కిషన్ రెడ్డి పరపతి రోజురోజుకూ పెరుగుతోంది. అధిష్టానం వద్ద ఆయన మాటకే కీలక ప్రాధాన్యత లభిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక నుంచి మంత్రుల కోటా వరకు ఆయన అభిప్రాయం కీలకంగా మారింది. అయితే, మరోవైపు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పదవిపై వస్తున్న ఊహాగానాలకు అధిష్టానం చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. కొడుకు వివాదం నేపథ్యంలో మంత్రి పదవి నుంచి తొలగిస్తారనే ప్రచారం సాగినప్పటికీ, అధిష్టానం బండి జోలికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.గతంలో ఆయనను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించడం వల్ల పార్టీ నష్టపోయిందని భావిస్తున్న హైకమాండ్, ఇప్పుడు మంత్రి పదవి నుంచి తప్పిస్తే మరింత ప్రతికూల



ప్రభావం పడుతుం దని అంచనా వేస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సైతం బండి సంజయ్ కుటుంబ వ్యవహారంపై డిఫెన్స్ చేస్తూ, అది చట్టపరిధిలోని అంశమని క్లీన్ చీట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డి కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా మిన్నకుండిపోయారు.మంత్రివర్గంలో కొత్తగా స్థానం సంపాదించుకునేందుకు రాష్ట్రం నుంచి గట్టి పోటీ నెలకొంది. కేంద్ర మంత్రి పదవి ఆశించిన వారిలో ధర్మపురి అర్వింద్‌తో పాటు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ ప్రధానంగా ఉన్నారు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేస్తే ఆ పదవి తనకే దక్కుతుందని అర్వింద్ ఆశలు పెట్టుకున్నప్పటికీ, బండి కంటిన్యూ అవుతుండటంతో ఆయన ఆశలు అడియాశలయ్యేలా కనిపిస్తున్నాయి. మరోవైపు రఘు నందన్ రావు పేరును అధిష్టానం సీరియస్‌గా పరిగణించడం లేదని తెలుస్తోంది.ప్రస్తుతం రేసులో అందరికంటే ముందు వరుసలో నిలిచింది ఇద్దరే. ఒకరు ఈటల రాజేందర్ కాగా, మరొకరు డీకే అరుణ. రాష్ట్రం నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నందున, వీరిద్దరికీ కలిపి పదవులు ఇవ్వడం కష్టమే. దీంతో ఈ ఇద్దరిలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుందనేది ఉత్కంఠ రేపుతోంది.ఈటల రాజేందర్ మంత్రి పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నారు.

గతంలో పార్టీలో చేరిన సమయంలో ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీలు కూడా ఉన్నాయి. పైగా ఈటల బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడం, ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో, ఆయనకు పదవి ఇస్తే రెండు వర్గాల నుంచి పార్టీకి మైలేజ్ వస్తుందని బీజేపీ భావించింది. ఇందులో కిషన్ రెడ్డి అభిప్రాయం అత్యంత కీలకంగా మారనుంది. కిషన్ రెడ్డి గనుక తన వీటో పవర్ ఉపయోగిస్తే, ఈటల కంటే డీకే అరుణ వైపే ఆయన మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మరి కిషన్ రెడ్డి మాటను పరిగణనలోకి తీసుకుని డీకే అరుణకు ఛాన్స్ ఇస్తారా? లేక ముందే ఇచ్చిన మాట ప్రకారం బీసీ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఈటల రాజేందర్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటారా? అనేది మోదీ తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంది.

# దేవాన్ష్ కళ్లజోడు తీసేస్తే.. మహానాడులో ఆసక్తికర చర్చ!

ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజున యువనాడు అనే కార్యక్రమం ప్రారంభించాలనే ప్రతిపాదనతోపాటు, మంత్రి లోకేశ్ కుమారుడు దేవాన్ష్ అందచందాలపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

టీడీపీ 44వ మహానాడు ఉత్సాహంగా కొనసాగుతోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడులో అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ తోపాటు పలువురు మంత్రులు, సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు ఒక్కొక్కరుగా ప్రసంగిస్తున్నారు. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పలు తీర్మానాలు ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజున యువనాడు అనే కార్యక్రమం ప్రారంభించాలనే ప్రతిపాదనతోపాటు, మంత్రి లోకేశ్ కుమారుడు దేవాన్ష్ అందచందాలపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మహానాడు వేదికపై పార్టీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తీవ్రమైన భావోద్వేగంతో మాట్లాడిన ఆనంద సాగర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అందం నందమూరి–నారా కుటుంబంలో ఒక్కరికే వచ్చిందని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ అచ్చంగా సీనియర్ ఎన్టీఆర్ రూపంలో కనిపిస్తున్నారని, దేవాన్ష్ కళ్ల జోడు పెట్టుకుంటున్నారని, అది తీసేస్తే సీనియర్ ఎన్టీఆర్ మాదిరిగానే కనిపిస్తారని చెప్పారు. మహానాడు వేదికపై ఆనందసాగర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా ఆయన దేవాన్ష్ ను కీర్తించడంతో పార్టీ నేతలు సైతం అవాక్కయ్యారని చెబుతున్నారు.



**'మహానాడు' తరహాలోనే 'యువనాడు'**

ఇక ఆనందసాగర్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' తరహాలోనే, అధినేత చంద్రబాబు పుట్టినరోజును కూడా ఒక పెద్ద పండుగలా నిర్వహించాలని ప్రతిపాదించారు. చంద్రబాబు జన్మదిన వేడుకలలో కేవలం కేక్ కటింగ్స్, అన్నదానం వంటి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా.. పార్టీ శ్రేణులంతా కలిసి ఒక ఉత్సవంలా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలకు 'చంద్రనాడు' లేదా 'యువనాడు' అని పేరు పెట్టాలని ఆయన సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు.

**నెట్టింట వైరల్ అవుతున్న వ్యాఖ్యలు**

నారా దేవాన్ష్‌ను నేరుగా లెజెండరీ యాక్టర్ ఎన్టీఆర్‌తో పోల్చడం, అలాగే చంద్రబాబు బర్త్‌డేను 'చంద్రనాడు'గా సెలబ్రేట్ చేయాలనడంపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది. టీడీపీ శ్రేణులు ఈ వ్యాఖ్యలను సమర్థిస్తూ సోషల్ మీడియాలో షేర్ చేస్తుండగా.. ప్రత్యర్థి పార్టీల నేతలు, నెటిజన్లు మాత్రం ఇది కాస్త అతిశయోక్తిగా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం మోకా ఆనంద సాగర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతున్నాయి.

# టీడీపీకి గేమ్ ఛేంజర్ కానున్న మహిళా రిజర్వేషన్

**విజయవాడ, మే 28, పెన్ పవర్:**
మహానాడు వేదికగా టీడీపీ చరిత్రాత్మక ప్రకటన చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండానే.. మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వబోతున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మహానాడులో తీర్మానం చేశారు. ఈ ఒక్క ప్రకటన.. ఏపీ రాజకీయాన్ని ఎలా మార్చబోతోంది. విపక్షాలకు ఒక రకంగా ఇది టీడీపీ విసిరిన సవాల్ అనుకోవచ్చా.. ఇప్పుడు వైసీపీ స్టాండ్ ఎలా ఉండే అవకాశంఉంది..మహానాడు మొదటిరోజే చరిత్రలో నిలిచే పోయే సంఘటన కనిపించింది. గతానికి భిన్నంగా హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. పూర్తిగా డిజిటల్ వేదికపై మీటింగ్స్ నిర్వహిస్తోంది.




స్త్రీశక్తి అనే థీమ్‌తో ఈసారి మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. మహిళా సాధికారత, యువత పాత్ర, సామాజిక సమతుల్యత లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలను రూపొందించింది. ఐతే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడు వేదిక నుంచి నారా లోకేష్.. భారీ అనౌన్స్‌మెంట్ చేశారు. మహిళల కోసం టీడీపీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని మహానాడు వేదికపై నుంచి ప్రకటించారు. మహిళా

రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా.. భవిష్యత్‌లో అన్ని ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు రిజర్వ్ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఇదే ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్ అవుతోంది.ఎన్నికల టైమ్‌లో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయని.. ఐతే ఎలక్షన్స్ తర్వాత మహిళలను మర్చిపోతాయని.. టీడీపీ విధానం.. నినాదం రెండూ మహిళల అభ్యున్నతే అన్నారు లోకేశ్. మహిళల విషయంలో గతంలో టీడీపీ చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే.. చంద్రబాబు సీఎంగా విద్యా సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇప్పుడు పార్టీ అభ్యర్థుల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడంతో టీడీపీ మరో ముందుడుగు వేసింది. టీడీపీ నిర్ణయం అమల్లోకి వస్తే.. పొలిటికల్‌గా గేమ్‌ఛేంజర్‌గా మారే అవకాశాలు క్లియర్‌గాకనిపిస్తున్నాయ్. నెక్స్ట్ ఎన్నికల్లో సైకిల్ పార్టీకి అతి పెద్ద ఆయుధంగా మారే అవకాశం ఉంటుంది. ఐతే అటు టీడీపీ ఒక్క స్టేట్‌మెంట్‌తో.. విపక్షాలకు సవాల్ విసిరినట్లు కూడా అయింది. ఇది రాజకీయాన్ని

మలుపు తిప్పే అవకాశాలు లేకపోలేదనే చర్చ జరుగుతోంది.రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా.. మహిళలకు 33శాతం సీట్లు ఇస్తే మాత్రం.. దేశ రాజకీయాల్లోనే టీడీపీ ప్రత్యేక స్థానంలో ఉంటుంది.

ప్రకటనల సంగతి ఎలా ఉన్నా.. జాతీయ స్థాయిలో ఏ పార్టీ కూడా మహిళలకు కచ్చితంగా 33శాతం టికెట్లు ఇవ్వడం లేదు. చాలా పార్టీలు 10 నుంచి 18శాతం మాత్రమే ఇస్తున్నాయ్. ఇదంతా ఎలా ఉన్నా.. ఇప్పుడు టీడీపీ చేసిన ప్రకటన వైసీపీని టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయ్. మహిళలకు సీట్ల కేటాయింపు విషయంలో ఆ పార్టీలు ఇదే దారిలో ప్రయాణించాల్సి ఉంటుంది. వాళ్లు కూడా 33శాతం సీట్ల కేటాయింపునకు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. . చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించే వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. మూడింట రెండు వంతు మెజారిటీ లేక వీగిపోయింది ఈ బిల్లు. అయితే ఈ బిల్లు ఇప్పుడు మరోసారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ మహిళా బిల్లు పై గట్టిగానే మాట్లాడుతున్నారు. జాతీయస్థాయిలో మిగతా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తరుణంలో మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంచలన నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ.బిల్లు ఆమోదంతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33 శాతం మహిళలకు టిక్కెట్లు ఇస్తామని ప్రకటించింది తెలుగుదేశం.స్త్రీ శక్తి థీమ్ తో సాగిన మహానాడు లో అదే మహిళలకు సంబంధించి కీలక

ప్రకటన చేశారు నారా లోకేష్. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. అంటే వచ్చే ఎన్నికల్లో దాదాపు 50 మంది

మహిళా ఎమ్మెల్యేలు సభకు రానున్నారు అన్నమాట. ఇప్పటికే నాయకులు తమ మహిళా వారసులను రంగంలోకి దించారు. పార్టీతో పాటు పాలనలో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇప్పుడు మహానాడువేదికగా యువరాజు లోకేష్ ప్రకటనతో సీనియర్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహానాడు వేదికపై పెద్ద చర్చ నడిచింది. అయితే చాలామంది నేతలు కుమార్తెలు లేకపోవడంతో కోడళ్లను రంగంలోకి దించేందుకు అక్కడి నుంచే ప్రణాళిక మొదలుపెట్టారు. మొత్తానికైతే మహానాడు వేదికగా తొలి రోజు ఒక సంచలన నిర్ణయం వెలువడటం నిజంగా గొప్ప విషయమే.దీంతో రాజకీయ సమీకరణాలే మారిపోతాయ్. టీడీపీ చేసిన ఒక్క ప్రకటన.. ఆ పార్టీ విధానాలకు అనౌన్స్‌మెంట్‌లా మాత్రమే కాదు.. రాజకీయాన్ని మార్చబోయే అస్త్రంగా కనిపిస్తోంది. మిగతా పార్టీల రియాక్షన్ ఎలా ఉంటుంది.. ఎలాంటి

నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి

# షర్మిళకు రాజ్యసభ..




**కడప, మే 28, పెన్ పవర్:** దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల సందడి కనిపిస్తోంది. పది రాష్ట్రాల నుంచి 24 మంది ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపికకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఆ పదవులన్నీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు సైతం రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం నడుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ వైపునకు తిప్పేందుకు షర్మిల కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపిక చేస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతానికి ఆమెకు సానుకూలమైన వాతావరణం ఉన్నట్లు తెలుస్తోంది.కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ మూడు పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పదవీ విరమణ చేయనున్నారు. అయితే కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆశిస్తున్నారు. అయితే సిద్ధరామయ్య వర్గం దానిని అడ్డుకుంటోంది. మద్యేమార్గంగా మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి పదవి అప్పగించి..రాజ్యసభకు సిద్ధరామయ్యకు పంపిస్తారని తెలుస్తోంది. మరో రెండు రాజ్యసభ పదవుల్లో ఒకటి షర్మిల కు ఖాయం చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అటు డీకే శివకుమార్ వర్గం సైతం షర్మిలకుమద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు షర్మిల. కానీ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. విలీన సమయంలోనే షర్మిలకుగట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరుపున రాజ్యసభ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఇప్పుడు దాని ప్రకారం కర్ణాటక నుంచి షర్మిలను ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఈ విషయంలోరాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. షర్మిలకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులను మరింతగా

ఆకర్షించవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో సైతం ఓట్ల పరంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే.. షర్మిల నాయకత్వాన్ని మరింత పెంచాలని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్

**విశాఖపట్టణం, మే 28, పెన్ పవర్:** విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ 20 కిలోమీటర్లు కాకుండా 13 కిలోమీటర్లు సరిపోతుందని కేంద్రానికి తెలిపింది. వాస్తవానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్లకు ప్రతిపాదనలు పంపింది.. కానీ 13 కిలోమీటర్లు సరిపోతుందని రైట్స్ చెబుతోంది.విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రం దగ్గర ఉన్నాయి. మొత్తం 20 కిలోమీటర్లు మేరు డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌ను ప్రతిపాదించగా.. ఈ అంశంపై సర్వే చేసిన రైట్స్ కన్సల్టెన్సీ మాత్రం 13 కిలోమీటర్లు చాలని కేంద్రానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ గాజువాక నుంచి హనుమంతవాక వరకు సరిపోతుందని కేంద్రానికి రైట్స్ కన్సల్టెన్సీ సూచించినట్లు సమాచారం. విశాఖపట్నంలో ఏకంగా 140.13 కిలోమీటర్లు మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ముందుగా మొదటి దశలో 46.23 కిలోమీటర్ల పొడవున రూ.11,498 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు.ఇంతలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నగరం మధ్యలోని నేషనల్ హైవే దగ్గర ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లై ఓవర్ నిర్మిస్తామని తెలిపింది. లంకెలపాలెం నుంచి మధురవాడ వరకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో మెట్రో రైలు ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ కారిడార్ ప్రతిపాదన వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ మెట్రో డబుల్ డెక్కర్ కారిడార్‌ను స్టీల్‌ప్లాంట్ నుంచి గాజువాక వరకు 5 కిలోమీటర్లు.. తాటిచెట్లపాలెం నుంచి మధురవాడ వరకు 15 కిలోమీటర్లు ప్లాన్ చేశారు. నేషనల్ హైవే మధ్యలో మెట్రో కారిడార్ స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు నిర్మించాలని భావించారు.ఈ ప్రతిపాదనతో భూసేకరణ అవసరం ఉండదని ఇలా డిజైన్ చేశారు. అలాగే మెట్రో ప్రాజెక్టు వ్యయం కూడా తగ్గుతుందన్నది భావించారు. మెట్రో కారిడార్ ఎన్‌హెచ్‌ఏఐ నిర్మిస్తామన్న ఫ్లైఓవర్‌పై వచ్చేలా డిజైన్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ కేంద్రానికి ఈ ప్రతిపాదనలకు సంబంధించిన డీపీఆర్‌ను పంపింది. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయి.. ఈ క్రమంలో నగర ప్రజలు మెట్రో రైల్ వస్తే బావుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంతలో డబుల్ డెక్కర్ ప్రతిపాదనల్ని కుదించాలని రైట్స్ సంస్థ కేంద్రానికి సిఫార్సు చేయడం చర్చనీయాంశమైంది. 20 కిలో మీటర్లకు ప్రతిపాదిస్తే 13 కిలోమీటర్లకు కుదించడం దారుణమన్నారు.

# కొత్త విమానశ్రయాలకు రెడీ

**కాకినాడ, మే 28, పెన్ పవర్:** ఏపీలో కొత్తగా ఎయిర్‌పోర్ట్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. కాకినాడ జిల్లాలో కూడా కొత్తగా ఎయిర్‌పోర్ట్‌ను ప్లాన్ చేయగా.. తుని–అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు

ప్రతిపాదించారు. తాజాగా విమానాశ్రయం సాధ్యతపై ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నివేదిక కోరింది. దీంతో కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎయిర్‌పోర్ట్

అంశంపై సమగ్ర సమాచారంతో ఓ నివేదికను సిద్ధం చేసి పంపించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్ట్‌లను ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపించగా..

ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. ఈ ఏడు విమానాశ్రయాల్లో కాకినాడ జిల్లాలో ప్లాన్ చేసిన ఎయిర్‌పోర్ట్ భూముల కేటాయింపునకు సంబంధించి కాస్త గందరగోళం ఏర్పడింది. తుని–అన్నవరం మధ్య ఏర్పాటు

చేయాలని భావించారు.. ఆ తర్వాత పాయకరావుపేట తుని మధ్యలో అంటూ ప్రచారం జరిగింది. అయితే మళ్లీ తుని–అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఈ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అప్డేట్ వచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. తుని–అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుల్ని కోరింది. భూసేకరణకు సంబంధించి వివరాలు అడిగారు. ప్రభుత్వ భూముల లభ్యత, ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదించిన చోటి నుంచి రోడ్డు ఎంత దూరంలో ఉంది. నీళ్లు, విద్యుత్ సహా మిగిలిన సౌకర్యాలు ఉన్నాయా.. భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, రికార్డులు వంటి అంశాలపై నివేదిక కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే రంగంలోకి దిగి వివరాలు సేకరించి నివేదికను అందించనున్నారు.కాకినాడ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన వచ్చిన సమయంలో తుని–అన్నవరం మధ్య తొండంగి మండలం బెండపూడి, పీఈ చిన్నాయిపాలెం మధ్య ప్లాన్ చేశారు. కొత్త విమానాశ్రయానికి అవసరమైన భూమిని కూడా గుర్తించారు. అలాగే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాథమికంగా ఓ నివేదికను అందజేశారు. కోల్‌తా–చెన్నై నేషనల్ హైవే 16కు ఆనుకుని, అన్నవరం రైల్వేస్టేషన్‌కు మూడు కిలోమీటర్ల సమీపంలో స్థలాన్ని గుర్తించారు. 2024లో అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ పీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నివేదికను అందజేశారు.. ఆ తర్వాత మళ్లీ ఈ కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై క్లారిటీ రాలేదు.. తాజాగా మరోసారి వివరాలు కోరారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే.. ఎయిర్ కార్గో ద్వారా కాకినాడ పోర్టు నుంచి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కంపెనీల నుంచి ఎగుమతులు చేయొచ్చంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# బలికి సిద్ధమైన ట్రంప్ బఫెలో.. చివరి క్షణంలో ఊహించని ట్విస్ట్!




అమెరికా అధ్యక్షుడిని పోలి ఉందంటూ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన ఓ అరుదైన తెల్లగేదె ఇప్పుడు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. వేలాది మంది సెల్ఫీలు దిగిన ఆ "ట్రంప్ బఫెలో"కు ఈద్ సందర్భంగా బలి తప్పదనుకున్న వేళ... చివరి క్షణంలో కథ ఊహించని మలుపు తిరిగింది. బలి పీఠం దాకా వెళ్లిన ఈ సెలబ్రిటీ గేదె ప్రాణాలను కాపాడటానికి స్వయంగా ప్రభుత్వమే రంగంలోకి దిగింది. ఈ క్రేజీ అండ్ హ్యాపీ ఎండింగ్ స్టోరీ విశేషాలు మీకోసం...

**డొనాల్డ్ ట్రంప్‌లాగే హెయిర్‌స్టైల్:**

బంగ్లాదేశ్‌లోని ఢాకాకు చెందిన ఓ ఫారంలో ఈ అరుదైన ఆల్బినో వైట్ గేదె పెరుగుతోంది. దీని బరువు దాదాపు 700 కిలోలు. దీని నుదుటిపై వేలాడే బంగారు రంగు జుట్టు చూడటానికి అచ్చు గుద్దినట్టు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ హెయిర్‌స్టైల్‌ను పోలి ఉంటుంది. ఇక అందుకే దీనికి ముద్దుగా "ట్రంప్" అని పేరు పెట్టారు. ఇంకేముంది, దీని లుక్ చూసి జనాలు ఫ్లాట్ అయిపోయారు. ఫారానికి క్యూ కట్టి మరీ సెల్ఫీలు దిగడం స్టార్ట్ చేశారు.

**బలి ఇవ్వాలని డిసైడ్ చేశారు కానీ:**

బక్రీద్ పండుగ వస్తుండటంతో, త్యాగంలో భాగంగా ఈ గేదెను బలి ఇవ్వడానికి ఓ వ్యక్తికి అమ్మేశారు. "ట్రంప్ బఫెలోను చాలా మిస్ అవుతాం.. కానీ పండుగ స్ఫూర్తి ముఖ్యం కదా" అని యజమాని చెప్పడంతో ఫ్యాన్స్ అంతా ఫీలయ్యారు. ఇక ఇంటర్నెట్ సెన్సేషన్ అయిన ఈ గేదె కథ విషాదంగా ముగిసిపోతుందని అందరూ బాధపడ్డారు.

**చివరి క్షణంలో హోం మంత్రి ఎంట్రీ:**

ఇక్కడే అసలైన ట్విస్ట్ పడింది! సోషల్‌మీడియాలో వస్తున్న కామెంట్లు, ఈ గేదెకు ఉన్న క్రేజ్ చూసి బంగ్లాదేశ్ హోం మంత్రిత్వ శాఖ అలర్ట్ అయింది. ఇంత అరుదైన జంతువును బలి ఇవ్వకూడదని భావించి, చివరి నిమిషంలో పోలీసులు రంగంలోకి దిగారు. ఇక గేదెను కొనుగోలు చేసిన వ్యక్తికి డబ్బులు లేదా మరో జంతువును బదులుగా ఇస్తామని చెప్పి, ఈ 'ట్రంప్' ప్రాణాలను కాపాడారు.

**ఇప్పుడు జూలో వీఐపీ ట్రీట్‌మెంట్:**

ప్రస్తుతం ఈ 'ట్రంప్ బఫెలో'ను సేఫ్‌గా ఢాకాలోని జాతీయ జూకు తరలించారు. అక్కడ దీని కోసం ఒక ప్రత్యేక షెడ్, స్పెషల్ కేర్‌టేకర్‌ను కూడా ఏర్పాటు చేశారు అధికారులు. రెండు వారాల పాటు దీనికి క్వారంటైన్ పూర్తి అయ్యాక, జూకి వచ్చే సందర్శకులకు అందుబాటులోకి ఉంచుతారు.

శరీరంలో మెలానిన్ లోపం వల్ల ఇలాంటి ఆల్బినో గేదెలు పుడతాయని, ఇవి బంగ్లాదేశ్‌లో చాలా అరుదని పశువైద్యులు చెప్తున్నారు.ఇక ఏదేమైనా, డొనాల్డ్ ట్రంప్ లుక్ ఉండటం వల్లే ఈ గేదె ప్రాణాలు దక్కాయంటూ నెటిజన్లు ఇప్పుడు తెగ ముచ్చటించుకుంటున్నారు. ఇక చనిపోవాల్సిన గేదె కాస్తా.. ఇప్పుడు జూలో సెలబ్రిటీగా మారి హ్యాపీగా లైఫ్ లీడ్ చేయబోతోంది.

# చెన్నైలో మళ్లీ కరోనా కేసులు.. ఆ జాగ్రత్త తప్పనిసరి!



కరోనా మహమ్మారి రోజులు గుర్తొస్తేనే ఇప్పటికీ గుండెల్లో గుబులు పుడుతుంది. అయితే, తాజాగా చెన్నైలో కోవిడ్ కేసుల సంఖ్య కొద్దిగా పెరుగుతుండటంతో ప్రజల్లో మళ్లీ టెన్షన్ మొదలైంది. వైరస్ పూర్తిగా అంతం కాలేదని, వాతావరణ మార్పుల వల్ల మళ్లీ అక్కడక్కడా బయటపడుతోందని వైద్యులు చెబుతున్నారు. మరి ఈ కొత్త కేసుల తీవ్రత ఎంతవరకు ఉంది? మనం భయపడాలా, వద్దా? అనే పూర్తి వివరాలు మీకోసం...

**కేవలం తేలికపాటి లక్షణాలు మాత్రమే!:**

ప్రస్తుతం చెన్నైలో కేసులు పెరుగుతున్నప్పటికీ, ఈ ఇన్‌ఫెక్షన్ల తీవ్రత చాలా తక్కువగా ఉందని ఆరోగ్య నిపుణులు భరోసా ఇస్తున్నారు. కావున ప్రజలు ఎక్కువగా ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఇప్పుడు నమోదవుతున్న కేసులలో స్వల్ప జ్వరం, గొంతు నొప్పి, పొడి దగ్గు, విపరీతమైన అలసట వంటి సాధారణ లక్షణాలు మాత్రమే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**ఆసుపత్రికి వెళ్లాల్సిన పనిలేదు:**

గతంలో కోవిడ్ వేవ్‌ల సమయంలో ఆసుపత్రుల్లో చేరడం, ఆక్సిజన్ అవసరం పడటం వంటి ఘోరమైన పరిస్థితులను చూశాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బాధితులకు కేవలం ఔట్‌పేషెంట్ పద్ధతిలోనే సాధారణ మందులు ఇస్తూ, ఇంటి వద్దే ఉండి చికిత్స పొందేలా డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు. ఇక ఎవరూ తీవ్ర అస్వస్థతకు గురికావడం లేదని స్పష్టం చేశారు.

**దీనికి కారణం ఏంటి?:**

ప్రస్తుతం వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ, తక్కువ తీవ్రతను కలిగి ఉన్న ఓమిక్రాన్ ఉప-వేరియంట్ల వల్లే ఈ కాలానుగుణ మార్పులు జరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇక సాధారణ జలుబు లేదా సీజనల్ వైరల్ ఇన్‌ఫెక్షన్ అనుకుని నిర్లక్ష్యం చేయకుండా, లక్షణాలు మూడు నాలుగు రోజులకు మించి కొనసాగితే కచ్చితంగా కోవిడ్ పరీక్ష చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**వీరు మాత్రం జాగ్రత్తగా ఉండాలి:**

ఈ ఇన్‌ఫెక్షన్లు సాధారణ వ్యక్తులపై పెద్దగా ప్రభావం చూపకపోయినప్పటికీ.. కొందరు మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇక ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు, అలాగే కిడ్నీ, గుండె, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.కరోనా ఇంకా పూర్తిగా పోలేదు, కాబట్టి పాత నిబంధనలను కాస్త గుర్తు చేసుకోవడం మంచిది. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి రద్దీగా ఉండే ప్రదేశాలలో మాస్కులు ధరించడం, శానిటైజర్ ఉపయోగించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు మళ్లీ పాటించాలి. భయపడాల్సిన పనిలేదు కానీ, అప్రమత్తంగా ఉంటే చాలు.

# భారత్ పై మళ్లీ నిషేధం.. ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా?

భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు, పండ్లకు అంతర్జాతీయంగా భలే క్రేజ్ ఉంటుంది. కానీ మన క్వారంటైన్ కేంద్రాల నిర్లక్ష్యం వల్ల తరచూ విదేశాల్లో నిషేధాల పర్వం నడుస్తోంది. తాజాగా జపాన్ దేశం మన మామిడి పండ్లపై నిషేధం విధించడంతో ఎగుమతిదారులు లబోదిబోమంటున్నారు. గతంలో ఐరోపా సమాఖ్య అమెరికా దేశాలు కూడా మన ఉత్పత్తులపై ఇలాంటి ఆంక్షలే విధించాయి. క్వాలిటీ కంట్రోల్ విషయంలో మన అధికారులు ఇప్పటికైనా మేల్కొని కఠినంగా వ్యవహరిస్తారా లేదా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆ వివరాలు చూద్దాం..

**కోట్లల్లో నష్టం.. నడిసముద్రంలో కంటైనర్లు:**

జపాన్ ప్రభుత్వం మార్చి 25, 2026 తర్వాత ఇండియా జారీ చేసిన తనిఖీ సర్టిఫికెట్లను తిరస్కరించింది. ఈ అకస్మాత్తు నిర్ణయం వల్ల అప్పటికే సముద్ర, వాయు మార్గాల్లో ప్రయాణిస్తున్న వందలాది టన్నుల మామిడి షిప్‌మెంట్‌లు మధ్యలోనే నిలిచిపోయాయి. పండ్లు కుళ్ళిపోయే ప్రమాదం ఉండటంతో ఎగుమతిదారులకు కోట్ల రూపాయల భారీ నష్టం వాటిల్లింది. ఇక దీంతో భారత ప్రభుత్వ సంస్థ 'అపెడా' రంగంలోకి దిగి జపాన్ అధికారులతో అత్యవసర చర్చలు జరుపుతోంది.

**ప్యాకేజింగ్‌లోనూ ఘోర తప్పిదాలు:**

సరిగ్గా మగ్గబెట్టకపోవడం ఒక ఎత్తయితే, పండ్లను ప్యాక్ చేసే విధానంలో కూడా మనవాళ్లు దొరికిపోయారు. ఇక తెగుళ్లు సోకకుండా వాడాల్సిన ప్రత్యేక 'ఇన్సెక్ట్-ప్రూఫ్' బాక్సుల సీలింగ్‌లో లోపాలు ఉన్నట్లు జపాన్ ఇన్‌స్పెక్టర్లు పట్టుకున్నారు. ఇక మన శుద్ధి కేంద్రాల్లో క్వాలిటీ ప్రమాణాలను తక్షణమే



పునరుద్ధరించేందుకు ప్రస్తుతం చర్యలు చేపట్టారు.

**గతంలో ఐరోపా సమాఖ్య ఇచ్చిన షాక్:**

ఇక ఇలాంటి ఘటనే 2014లో కూడా జరిగింది. ఇండియా నుంచి లండన్ వెళ్లిన మామిడి కంటైనర్లలో 'పండ్ల ఈగలు' ఉన్నట్లు అక్కడ ఆఫీసర్ లు గుర్తించారు. ఇక దీనివల్ల యూరప్ స్థానిక పంటలు దెబ్బతింటాయని భావించి.. మామిడితో పాటు మన కాకరకాయ, పొట్లకాయ, వంకాయలపై ఐరోపా సమాఖ్య నిషేధం విధించింది. అయితే ఇక భారత్ తగిన రక్షణ చర్యలు చేపట్టడంతో 2015లో ఆ నిషేధం తొలగిపోయింది.

**అమెరికాలో మన దానిమ్మపళ్లకు ఆంక్షలు:**

భారతీయ దానిమ్మపళ్లకు ముఖ్యంగా 'భగవా' రకానికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. కానీ వీటిలో ఉండే 'కాయ తొలిచే పురుగు' తమ దేశంలో వ్యాపిస్తుందనే భయంతో ఒకప్పుడు అమెరికా అధికారులు ఆంక్షలు విధించారు. దీనికోసం భారత్ ప్రత్యేకంగా ఇరాడియేషన్ కిరణాల ద్వారా క్రిమిసంహారక చర్య అనే సరికొత్త పద్ధతిని ప్రవేశపెట్టిన తర్వాతే అమెరికా మళ్లీ దిగుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.విదేశీ మార్కెట్లు నాణ్యత విషయంలో అస్సలు రాజీ పడవు. ఒక్క చిన్న పురుగు కనిపించినా మన ఇమేజ్ తగ్గుతుంది. ఇప్పటికైనా మన అధికారులు, ఎగుమతిదారులు అంతర్జాతీయ ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలి. అప్పుడే మన దేశ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో బ్రాండ్ వాల్యూ పెరుగుతుంది, రైతులకు మేలు జరుగుతుంది.

# సీబీఎస్ఈ 12th ఫెయిల్.. 19 ఏళ్ల యువకుడి బ్లాగ్ తో రచ్చరచ్చ

కేంద్ర విద్యాశాఖ పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతవారం నీట్ పరీక్ష రద్దుతో మొదలైన వివాదం.. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలతో మరింత ముదిరింది. పరీక్షల నిర్వహణలో సీబీఎస్ఈ ఘోరంగా విఫలమైందని విద్యార్థులు, తల్లిదండ్రులు ధ్వజమెత్తుతున్నారు. తమను మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ మండిపడుతున్నారు. బోర్డు కొత్తగా తీసుకువచ్చిన ఆన్ లైన్ మార్కింగ్ విధానం సరిగా లేదని, దీనివల్ల విద్యార్థుల జవాబు పత్రాలు తారుమారు కావడం, సరిగా స్కానింగ్ చేయకపోవడం వల్ల రిజల్ట్ పై ప్రభావం పడిందని చెబుతున్నారు. దీంతో పరీక్షలు రాసిన 17 లక్షల మంది విద్యార్థుల్లో 4.04 లక్షల మంది రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సివచ్చిందని అంటున్నారు.

సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు, రీవాల్యుయేషన్ ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వ్యవహారానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలని, ఆయన తక్షణం రాజీనామా చేయాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత ఎంట్రీతో సీబీఎస్ఈ వివాదం రాజకీయంగా రచ్చ రచ్చగా మారుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. సీబీఎస్ఈ బాధ్యతరాహిత్యం వల్ల ఫలితాలు విడుదలై రెండు వారాలు అవుతున్నా, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు.

**అసలేం జరిగిందంటే..**

ఈ ఏడాది సీబీఎస్ఈ పరీక్షల్లో కొత్తగా ఆన్ లైన్ స్క్రీనింగ్ విధానం ప్రవేశపెట్టింది. ఇందులో కాంట్రాక్టు దక్కించుకున్న



సంస్థ సరిగా జవాబుపత్రాలను స్కానింగ్ చేయలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఫలితాలు విడుదలైన తర్వాత కొందరు విద్యార్థులు ఆశించినన్ని మార్కులు రాకపోవడంతో రీవాల్యుయేషన్ కోసం అప్లై చేసుకోగా, అసలు విషయం బయటపడింది. రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ జవాబు పత్రాలు పరిశీలించుకునే వెసులుబాటు ఉంది. దీంతో సీబీఎస్ఈ నిర్లక్ష్యం బయటపడిందని అంటున్నారు. కొందరు విద్యార్థులకు తమ జవాబు పత్రాలకు బదులుగా ఇతరులవి ఇవ్వడంతో ఫలితాల్లో తప్పులు దొర్లినట్లు వెల్లడైందని అంటున్నారు.

ఈ విషయంపై వేదాంత్ శ్రీవాస్తవ అనే విద్యార్థి సోషల్ మీడియాలో బోర్డు పనితీరుపై విమర్శలు గుప్పించగా, ఆయన పాకిస్థాన్ ఏజెంట్ అంటూ కొందరు ట్రోల్ చేశారు. అయితే శ్రీవాస్తవ చెప్పింది నిజమేనంటూ బోర్డు అంగీకరించడంతో ప్రశ్నపత్రాలు స్కానింగ్ లో లోపాలు బయటపడ్డాయని అంటున్నారు. ఇదే విషయాన్ని వివరిస్తూ నిసర్గ అధికారి అనే 19 ఏళ్ల యువకుడు రాసిన ఒక చిన్న బ్లాగ్ తీవ్ర సంచలన చర్చకు కారణమైందని అంటున్నారు. సీబీఎస్ఈ బోర్డు వినియోగిస్తున్న ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పోర్టల్‌లో ఉన్న తీవ్రమైన సాంకేతిక లోపాలను, సైబర్ సెక్యూరిటీ పరమైన లీకేజీలను అతడు తన బ్లాగ్ ద్వారా ఆధారాలతో సహా బయటపెట్టాడు. ఈ బ్లాగ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. తీవ్ర ఒత్తిడి నడుమ సీబీఎస్ఈ ఈ పోర్టల్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని చెబుతున్నారు.

సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష పత్రాల తారుమారు సమాచారం దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఒక విద్యార్థి పేపర్లు మరొకరికి ట్యాగ్ చేయడం వల్ల ఒకరి మార్కులు తగ్గి, మరొకరికి అన్యాయంగా మార్కులు పెరిగాయని అంటున్నారు. దీంతో మొత్తం 17 లక్షల మంది విద్యార్థుల ఫలితాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 4 లక్షల మంది మాత్రమే కాదని, దరఖాస్తు చేయని లక్షల మంది విద్యార్థులు కూడా నష్టపోయారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అంతేకాకుండా ఈ ప్రభవం విద్యార్థుల ఉన్నత చదువులపైనా పడుతోందని చెబుతున్నారు.

# 5 లక్షల ప్రాణాల బలి.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెనుక కన్నీటి కథ!

ఒకప్పుడు నవ్వులతో పచ్చటి పొలాలతో కళకళలాడిన ఊర్లు... ఈరోజు శ్మశాన నిశ్శబ్దంతో మూగబోయాయి. అమ్మ ఒడిలో ఆడుకోవాల్సిన పసిపిల్లలు, కాంక్రీటు శిథిలాల మధ్య, శరణార్థ శిబిరాల్లో ఆకలితో కన్నీళ్లు కారుస్తున్నారు. రాత్రి పడుకుంటే పొద్దున సూర్యుడిని చూస్తామో లేదో తెలియని భయం. "నాన్న క్షేమంగా తిరిగి వస్తాడు" అని ఎదురుచూసిన పసి హృదయాలకు... ఇప్పుడు మిగిలింది గోడలపై ఉన్న ఫోటోల్లో నిశ్శబ్ద చిరునవ్వులే!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై నాలుగో ఏడాదిలోకి అడుగుపెట్టింది. కానీ ఈ రక్తపాతానికి ముగింపు ఎక్కడో ఎవరికీ తెలియడం లేదు. ప్రతి రోజు బాంబుల మోతలు, క్షిపణుల దాడులు, కాలిపోయిన భవనాలు, నెత్తురోడుతున్న వీధులు... ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయి. అధికార పోరాటం పేరుతో సాగుతున్న ఈ రాక్షస క్రీడ, మానవత్వాన్ని ముక్కలు ముక్కలుగా చీల్చేస్తోంది.

**ఆ నంబర్ల వెనుక ఉన్నది మనుషులు.. అంకెలు కావు!**

తాజా నివేదికలు వింటుంటేనే గుండె తరుక్కుపోతోంది. ఇప్పటివరకు 5 లక్షల మందికి పైగా రష్యా సైనికులు మరణించినట్లు లేదా తీవ్రంగా గాయపడినట్లు బ్రిటన్ నిఘా సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఉక్రెయిన్ వైపు జరిగిన ప్రాణనష్టం కూడా తక్కువేమీ కాదు.కానీ ఐదు లక్షలు అనేది కేవలం ఒక సంఖ్య కాదు... ప్రతి సంఖ్య వెనుక ఒక జీవం ఉంది. ఒక కుటుంబం ఉంది. ఒక తల్లి కన్నీరు ఉంది. ఒక భార్య సుదీర్ఘ నిరీక్షణ ఉంది. ఒక చిన్నారి అంధకారమైన భవిష్యత్తు ఉంది. యుద్ధంలో చనిపోతున్నది కేవలం సైనికులు మాత్రమే కాదు, వారిపైనే ఆధారపడి బతుకుతున్న కొన్ని లక్షల మంది ఆశలు, ఆశయాలు.

**సాంకేతికత పెరిగింది... మానవత్వం చచ్చింది!**

ఈ యుద్ధంలో గెలుపు కోసం ఇరు దేశాలు ప్రాణాంతక



ఆయుధాలను ముంచెత్తుతున్నాయి. డ్రోన్లు, హైపర్‌సోనిక్ క్షిపణులు, ఆధునిక యుద్ధ సాంకేతికత... ఇవన్నీ మానవ జీవితం ఎంత చౌకైపోయిందో ప్రపంచానికి చాటిచెబుతున్నాయి. ఏసీ గదుల్లో కూర్చుని ఒక బటన్ నొక్కితే చాలు... అవతలి వైపు వందలాది ప్రాణాలు క్షణాల్లో మట్టిలో కలిసిపోతున్నాయి. యుద్ధభూమిలో మనుషులు కేవలం "శరీరాలుగా", కేవలం "లక్ష్యాలుగా" మారిపోతుండటం నాగరిక సమాజానికి అవమానకరం. ఉక్రెయిన్ నగరాల్లో పరిస్థితి మరింత హృదయ విదారకం.విద్యుత్ లేక అంధకారంలో గడిపే గడ్డకట్టే రాత్రులు... సైరన్ శబ్దం వినబడగానే బాంబుల భయంతో నేలమాళిగల్లో ఊపిరాడక తలదాచుకునే కుటుంబాలు... పాఠశాలలకు వెళ్లి చదువుకోవాల్సిన బాల్యం, శరణార్థ శిబిరాల్లో బిచ్చగాళ్లలా మారిపోవడం...

ఇవన్నీ చూస్తుంటే అసలు మనం 21వ శతాబ్దంలోనే ఉన్నామా అనే సందేహం కలగక మానదు.

**బాధ ప్రపంచమంతటిదీ...**

ఈ యుద్ధం కేవలం రెండు దేశాల సరిహద్దుల మధ్యే ఆగలేదు. దీని మంటలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. చమురు ధరలు ఆకాశాన్నంటాయి, ఆహార కొరత ఏర్పడింది, లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. యుద్ధం ఎక్కడో జరుగుతుండవచ్చు, కానీ దాని తాలూకు ఆకలి కేకలు, ఆర్థిక భారాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేదవాడి నడ్డి విరుస్తున్నాయి. అయినా సరే... శాంతి చర్చల ఊసే లేదు. ఒకవైపు పాశ్చాత్య దేశాల ఆయుధాల మద్దతుతో ఉక్రెయిన్ పోరాడుతుండగా... మరోవైపు రష్యా తన పంతాన్ని వీడటం లేదు. ఈ అహంకారాల మధ్య, అధికార రాజకీయాల మధ్య నలిగిపోతున్నది మాత్రం అమాయక ప్రజల జీవితాలే.

# ఇటీవల పెరుగుతున్న కొత్త అనారోగ్యం!



సోషల్ మీడియాలో నిమగ్నమైనప్పుడో, వీడియోలు స్క్రోల్ చేస్తున్నప్పుడో ఒక్కసారిగా తలతిరగడం, వికారం, తలనొప్పి వంటి సమస్యలు మీలో తలెత్తుతున్నాయా? అయితే అది సైబర్ సిక్‌నెస్ వల్ల కావచ్చు! అంటున్నారు నిపుణులు. డిజిటల్ పరికరాలను అతిగా ఉపయోగించడంవల్ల వచ్చే మోషన్ సిక్‌నెస్ రకాల్లో ఇదొకటి. మొబైల్, కంప్యూటర్, వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్ వంటివి ఉపయోగిస్తున్నప్పుడు, హెడ్‌సెట్ ధరించి వర్చువల్ ప్రపంచంలో మోషన్ (కదలిక) అనుభవిస్తున్నప్పుడు తలెత్తుతుంది. ఎందుకంటే కళ్లు వర్చువల్‌లో రన్నింగ్, ఫ్లయింగ్ వంటి కదులుతున్న దృశ్యాలను చూస్తుంటాయి. కానీ శరీరం నిజంగా స్థిరంగా ఉంటుంది. ఈ పరిస్థితి మెదడుకు విజువల్ (కళ్లు) అండ్ వెస్టిబ్యులర్ (ఇన్నర్ ఇయర్ బ్యాలెన్స్) సిగ్నల్స్ మధ్య అసమతుల్యతకు, అసమంజసత్వానికి కారణం అవుతుంది. దీనినే స్నరీ కాన్‌ఫ్లిక్ట్ అంటారు. నిజానికి కొవిడ్ మహమ్మారి సమయంలో లాక్ డౌన్, భౌతిక దూరం వంటి కారణాలతో రిమోట్ వర్క్, ఆన్‌లైన్ సోషలైజేషన్ పెరిగింది. దీంతో సహజంగానే స్క్రీన్ టైమ్ కూడా పెరిగింది. ఈ పరిస్థితి సైబర్ సిక్‌నెస్‌ను కూడా మరింత ఎక్కువ చేసింది. మొదట వర్చువల్ రియాలిటీలో గుర్తించబడిన ఈ సమస్య, కళ్లు చూసే విజువల్ మోషన్, శరీరం అనుభవించే స్థిరత్వం మధ్య అసమంజసత్వం వల్ల వస్తుంది. ఈ సందర్భంగా నిపుణులు కనుగొన్నారు. దీనినే సెన్సరీ కాన్ఫ్లక్ట్ థియరీగా పేర్కొన్నారు. అయితే ఇది మరీ కొత్తదేమీ కాదు. పురాతన కాలంలో కూడా మరో రూపంలో మోషన్(కదలిక) సిక్‌నెస్ ఉండేది. ఉదాహరణకు సముద్ర అనారోగ్యం 800 ఃఅఇ నాటిది, కానీ నేటి డిజిటల్ యుగంలో ఇది సోషల్ మీడియా స్క్రోలింగ్, గేమింగ్ వంటి కార్యకలాపాల్లో కనిపిస్తోంది. ఇది నిజమైన కదలిక లేదా స్థానచలనం లేని పరిస్థితుల్లో, కళ్లు మాత్రమే వర్చువల్‌గా కదలికలను చూస్తూ ఉన్నప్పుడు మెదడు గందరగోళానికి గురవుతుంది. దీంతో తలనొప్పి, తల తిరగడం, వికారం వంటివి తలెత్తుతాయి. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లలో నిమగ్నమై పోవడం, సోషల్ మీడియాలో గంటల తరబడి గడపడం ఇందుకు కారణం అవుతున్నదని నిపుణులు చెబుతున్నారు. లాంగ్ స్క్రీన్ టైమ్, ఫాస్ట్ మూవింగ్ కంటెంట్, అలాగే మోషన్ సిక్‌నెస్ హిస్టరీ ఉన్నవారిలో ఈ సమస్య మరింత అధికం అవుతుంది. తలనొప్పి, తల తిరగడం, కళ్లు తిరగడం, కళ్లపై ఒత్తిడి లేదా అలసట, శరీరంపై చెమటలు పట్టడం, వికారం, కొన్నిసార్లు వాంతింగ్స్ అవడం వంటివి సైబర్ సిక్‌నెస్ లేదా మోషన్ సిక్‌నెస్ లక్షణాలుగా పేర్కొనవచ్చు. ఇవి స్క్రీన్ చూడటం ఆపేసిన తర్వాత కూడా కొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చు. సాధారణంగా స్క్రీన్‌టైమ్ తగ్గించడం లేదా లక్షణాలు తగ్గే వరకు డిజిటల్ పరికరాలు, స్క్రీన్‌లకు దూరంగా ఉండటంవంటి నివారణ చర్యలతో సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సైబర్‌సిక్‌నెస్‌కు ప్రత్యేక చికిత్స అంటూ ఏదీ లేదు. ఆన్‌లైన్‌లో లేదా సోషల్ మీడియాలో తరచుగా నిమగ్నమయ్యేవారు ప్రతీ 20 లేదా 30 నిమిషాలకు బ్రేక్ తీసుకోవాలి. లేదా 20-20-20 రూల్ ఫాలో కావాలి. అంటే ప్రతీ 20 నిమిషాలకు ఒకసారి 20 సెకన్ల బ్రేక్ తీసుకొని, 20 అడుగుల దూరంలో పరిసరాలను చూడాలి. ముఖ్యంగా స్క్రీన్ టైమ్ తగ్గించంచడం, సరైన దూరం పాటించడం, స్క్రీన్ సెట్టింగ్స్‌లో బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ తగ్గించడం, మోషన్ స్మూత్‌నెస్ పెంచడం వంటివి నివారణలో భాగమని చెప్పవచ్చు. అలాగే నీళ్లు ఎక్కువగా తాగడంవల్ల బాడీ హైడ్రేటెడ్‌గా ఉండి సిక్‌నెస్ లక్షణాల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

# ఉదయాన్నే తిన్నారనుకోండి..!



శీతాకాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఫైబర్, ఐరన్ లాంటి ముఖ్య పోషకాలతో నిండి ఉంటుంది. కీళ్ల నొప్పులు, అలసట, జలుబు లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. శీతాకాలంలో ఎండు ఖర్జూరం తినొచ్చా.? లేదా.? ఇది అందరిలోనూ ఉండే ప్రశ్న. ఈ వింటర్ సీజన్‌లో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ఖర్జూరం ఎముకలను బలంగా మార్చడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరిచడంలో సహాయపడుతుంది. డ్రై ఫ్రూట్స్‌లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా చలికాలంలో కొన్ని ప్రత్యేకమైన డ్రై ఫ్రూట్స్ తీసుకుంటే శరీరానికి మరింత శక్తి, రోగనిరోధక శక్తి లభిస్తాయి. అలాంటి వాటిలో ఎండు ఖర్జూరం ఒకటి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, పొటాషియం, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి లాంటి కీలక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక రకాల వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చలికాలంలో వచ్చే ఎముకల నొప్పులు, జీర్ణ సమస్యలు, అలసట లాంటి సమస్యలకు ఎండు ఖర్జూరం మంచి ఔషధంలా పనిచేస్తుంది. చలికాలంలో చాలామందికి నడుము నొప్పి, కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు ఎండు ఖర్జూరం చాలా ఉపయోగపడుతుంది. రాత్రి ఒక గ్లాసు నీటిలో రెండు ఎండు ఖర్జూరాలు, ఒక చెంచా మెంతులు నానబెట్టి ఉంచి.. ఉదయం లేచిన వెంటనే ఖర్జూరాలను నమిలి తిని, ఆ నీటిని వడగట్టి తాగాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే శరీరంలోని నొప్పులన్నీ క్రమంగా తగ్గుతాయి. ఎప్పుడూ అలసటగా ఉండటం, శరీరంలో శక్తి లేకపోవడం లాంటి సమస్యలు ఉంటే ఎండు ఖర్జూరం మంచి పరిష్కారం. రాత్రి పూట లేదా ఉదయం ఎండు ఖర్జూరం తినడం వల్ల శరీరానికి ఎనర్జీ వస్తుంది. అలాగే ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత సమస్య ఉన్నవారికి ఇది ఎంతగానో ఉపయోగకరం. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడి, రక్తహీనత లక్షణాలైన అలసటను తగ్గిస్తుంది. చలికాలంలో ఛాతిలో కఫం చేరడం, దగ్గు, జలుబు లాంటి శ్వాస సంబంధిత సమస్యలు సర్వసాధారణం. రెండు ఎండు ఖర్జూరాలను బాగా నమిలి తిని, తర్వాత కొద్దిగా గోరువెచ్చని నీరు తాగితే కఫం కరిగి బయటకు రావడంలో సహాయపడుతుంది. తద్వారా శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, మెగ్నీషియం అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ బలపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. క్రమం తప్పకుండా ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా పనిచేస్తాయి. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఎండు ఖర్జూరం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె పనితీరును బలోపేతం చేస్తుంది. అలాగే, రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నుంచి శరీరం రక్షణ పొందుతుంది. చలికాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం శరీరానికి చాలా మంచిది. రోజు పరిమిత మోతాదులో తీసుకుంటే శక్తి, ఆరోగ్యం రెండు మెరుగవుతాయి. అయితే, మధుమేహం ఉన్నవారు మాత్రం వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవడం మంచిది.



# ఏ టిఫిన్ బాక్స్ ఆరోగ్యానికి మంచిది..?

మీ ఆరోగ్యాన్ని కాపాడటానికి సరైన టిఫిన్ బాక్స్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ప్లాస్టిక్ బాక్స్‌లు హానికరమైన రసాయనాలను విడుదల చేసి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయి. కాబట్టి మంచి టిఫిన్ బాక్సులు ఎంచుకోవడం బెటర్. సాధారణంగా మనం ఆరోగ్యంగా ఉండాలని పోషకాలున్న ఆహారాన్ని వండుకుంటాం. కానీ ఆ ఆహారాన్ని దేనిలో తీసుకెళ్తున్నాం అనే విషయాన్ని మాత్రం పట్టించుకోం. మార్కెట్‌లో దొరికే రంగురంగుల డిజైన్లు, తక్కువ ధర చూసి మనం ఎంచుకునే టిఫిన్ బాక్స్‌లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా భారతీయ ఇళ్లలో ఎక్కువగా కనిపించే స్టీల్ టిఫిన్లే అత్యంత సురక్షితమైనవి. ఇవి రసాయన రహితం, మన్నికైనవి, తేలికగా ఉంటాయి. ఆహారం రుచిని, పోషకాలను ఇవి మార్చవు. వీటిని మైక్రోవేవ్‌లో పెట్టలేము. ద్రవ పదార్థాల కోసం లీక్-ప్రూఫ్ మూతలు ఉన్న వాటినే ఎంచుకోవాలి. స్కూలుకు వెళ్లే పిల్లలకు, ఆఫీసులకు వెళ్లే వారికి ఇది అత్యంత ఉత్తమమైన ఎంపిక. ఆధునిక జీవనశైలిలో గాజు టిఫిన్ల వినియోగం పెరుగుతోంది. గాజు రసాయన రహితమైనది. ఆహారం వాసన రాకుండా ఉంటుంది. ఆఫీసుల్లో నేరుగా మైక్రోవేవ్‌లో వేడి చేసుకోవడానికి ఇది వీలుగా ఉంటుంది. ఇవి బరువుగా ఉంటాయి. కింద పడితే విరిగిపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా వాడగలిగే పెద్దలకు, ఆఫీసు ఉద్యోగులకు ఇది మంచిది. పాత కాలంలో ఇత్తడి పాత్రలనే వాడేవారు. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. ఇత్తడిలో ఆహారం ఉంచడం వల్ల శరీరానికి అవసరమైన ఖనిజాలు అందుతాయి. ఇది బాక్టీరియా పెరగకుండా చూస్తుంది. నిమ్మకాయ, టమోటా వంటి ఆమ్ల ఆహారాలతో ఇత్తడి ప్రతిచర్య జరుపుతుంది. అలాగే వీటిని శుభ్రం చేయడం, మెరిసేలా చూసుకోవడం కాస్త కష్టమైన పని. ఇంట్లో ఉండేవారికి, చిన్న ప్రయాణాలు చేసే వారికి ఇది అనుకూలం. చౌకగా దొరుకుతాయని ప్లాస్టిక్ బాక్సుల వైపు వెళ్లడం ఆరోగ్యానికి చేటు. బరువు తక్కువ, రంగురంగుల డిజైన్లలో లభిస్తాయి. వేడి ఆహారాన్ని ప్లాస్టిక్‌లో ఉంచినప్పుడు అది హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. ఇది దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉంది. అత్యవసరమైతే తప్ప ప్లాస్టిక్ వాడకపోవడమే మంచిది.

# పొద్దుతిరుగుడు సూపర్ బెనిఫిట్స్..



మహిళల హార్మోన్ల సమతుల్యత, ఋతుక్రమ నొప్పుల ఉపశమనానికి పొద్దుతిరుగుడు విత్తనాలు అద్భుత ఔషధం. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. చిరాకు, కోపాన్ని తగ్గించి, క్యాన్సర్, గుండె జబ్బుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఎముకల బలోపేతానికి, డయాబెటిస్ నియంత్రణకు కూడా సహాయపడతాయి. మహిళల శరీరంలో హార్మోన్ల సమతుల్యతలో అనేక హెచ్చుతగ్గులు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఈ మార్పులు వారిని చాలా ఇబ్బంది పెట్టడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. మహిళలు తరచుగా చిరాకుగా కనిపిస్తుంటారు. చిన్న విషయాలకే కోపంగా ఉండటం ప్రారంభిస్తారు. దీంతో పాటు పీరియడ్స్ సమయంలో తీవ్రమైన కడుపు, వెన్నునొప్పి సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది మహిళలకు ఎక్కువ రోజుల ముందుగానే పీరియడ్స్ నొప్పులు రావడం ప్రారంభిస్తాయి.. అలాంటి మహిళలు సమస్యను ఎలా వదిలించుకోవాలో తెలియక చాలా ఆందోళన చెందుతారు. కానీ, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఎందుకంటే..అటువంటి పరిస్థితుల్లో కొన్ని విత్తనాలు మీకు ఆరోగ్యానిస్తాయి. అందులో ఒకటి పొద్దుతిరుగుడు. పొద్దుతిరుగుడు విత్తనాలు చాలా శక్తివంతమైనవి. దీనిలో ప్రోటీన్, కొవ్వు మంచి పరిమాణంలో ఉంటుంది. అంతేకాదు.. అనేక రకాల విటమిన్లు, జింక్, మాంగనీస్, రాగి, మెగ్నీషియం, ఇనుము, పాంతోతేనిక్ ఆమ్లం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇతర విత్తనాల కంటే ఎక్కువ విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకాదు..క్యాన్సర్‌ను నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. థైరాయిడ్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు కూడా పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవాలి. ఇది ఎముకలను బలపరుస్తుంది. కణాల పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ విత్తనంలో సరైన మొత్తంలో అయోడిన్, సెలీనియం ఉంటాయి. ఇది థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకుంటే అనేక రకాల క్యాన్సర్ల నుండి రక్షించుకోవచ్చు. ఈ విత్తనాల్లోని విటమిన్ ఇ క్యాన్సర్ నిరోధకమే కాకుండా గుండెను బలంగా చేయడంలో కూడా చాలా శక్తివంతమైనది. ఇది గుండె నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. ట్రైగ్లిజరైడ్‌లను కూడా తగ్గిస్తుంది. గుండెలో మంటను నివారిస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో అనేక రకాల ఖనిజాలు ఉంటాయి. వాటిలో మెగ్నీషియం, పాంటోథెనిక్ ఆమ్లం ఉన్నాయి. ఇవి కండరాల నొప్పులను తగ్గిస్తాయి.



# ప్రతి రోజూ టమోటా తింటే ఏమవుతుంది?

టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? అన్ని కూరగాయల్లో కెల్లా టమాటాది ప్రత్యేక స్థానం. ఎందుకంటే.. వంట ఏదైనా సరే.. టమాటా లేనిదే అసంపూర్ణం అని చెప్పాలి. వివిధ రకాల కూరగాయలు, సలాడ్‌లతో సహా అనేక వంటలలో ఉపయోగిస్తారు. టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, చర్మం, జీర్ణవ్యవస్థకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు పోతాయి. రోజూ పచ్చి టమాటా తింటే బీపీ తగ్గడంతో పాటు కొలెస్ట్రాల్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంటాయి. ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. టమాటాలో విటిన్ సి ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరగడానికి ఇది చాలా కీలకం. టమాటా యాంటీ ఆక్సిడెంట్ లా కూడా పని చేస్తుంది. బాడీ సెల్స్ డ్యామేజ్ కాకుండా అడ్డుకుంటుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. స్కిన్ ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా రక్షిస్తుంది. టమాటాతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అందుకు కారణం ఏంటంటే..టమాటాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. టమాటాలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా ఉంచుతుంది. బ్లడ్ క్లాటింగ్ లేకుండా చూస్తుంది.

# వంటగదిలో ఈ తప్పులు చేస్తున్నారా..!



హిందూ ధర్మశాస్త్రం ప్రకారం.. ఇల్లు కేవలం నివాసం మాత్రమే కాదు.. అది శక్తి నిలయం. ముఖ్యంగా ఇంట్లోని వంటగది అత్యంత పవిత్రమైన ప్రాంతం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఐశ్వర్యం, శ్రేయస్సుకు మూలమైన అన్నపూర్ణేశ్వరి దేవి కొలువయ్యే స్థానం ఇది. అయితే మనం తెలియకుండా చేసే కొన్ని చిన్న తప్పులు వంటగదిలో వాస్తు దోషాలను కలిగించి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు, కుటుంబ కలహాలకు దారితీస్తాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. మురికి పాత్రలు: చాలామంది రాత్రి పూట భోజనం చేసిన తర్వాత పాత్రలను కడగకుండా సింక్‌లోనే వదిలేసి, ఉదయాన్నే శుభ్రం చేస్తుంటారు. వాస్తు ప్రకారం ఇది అత్యంత ప్రమాదకరం. రాత్రంతా ఉండే మురికి పాత్రలు ప్రతికూల శక్తిని పెంచుతాయి. ఇది లక్ష్మీదేవి రాకను అడ్డుకోవడమే కాకుండా, ఇంట్లో అనవసర ఖర్చులను పెంచుతుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. అగ్ని - నీరు: వంటగదిలో స్టవ్, సింక్ లేదా వాటర్ ట్యాప్ ఒకదానికొకటి చాలా దగ్గరగా లేదా ఒకే వరుసలో ఉండకూడదు. అగ్ని, నీరు విరుద్ధ అంశాలు కావడం వల్ల ఇవి దగ్గరగా ఉంటే దంపతుల మధ్య గొడవలు, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మందులు-విరిగిన పాత్రలు: వంటగదిని కేవలం ఆహారానికి మాత్రమే పరిమితం చేయాలి. వంటగదిలో మెడికల్ కిట్‌లు లేదా మందులు ఉంచడం అశుభం. ఇది ఇంట్లోని వారు తరచూ అనారోగ్యం పాలయ్యేలా చేస్తుంది. పగిలిన పాత్రలు ఆర్థిక నష్టానికి, పేదరికానికి సంకేతం. వాటిని వెంటనే తొలగించాలి. స్టవ్ పైన లేదా వంటగదిలో అద్దం, దేవతల ఫోటోలు ఉంచడం వాస్తు విరుద్ధం. శుభప్రదమైన దిశలు: వంట చేసేటప్పుడు ఎల్లప్పుడూ తూర్పు వైపు ముఖం ఉంచడం శ్రేయస్కరం. దక్షిణం వైపు తిరిగి వంట చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వాస్తు ప్రకారం వంటగది ఆగ్నేయ మూలలో ఉండటం అత్యంత శుభప్రదం. వంటగదిలోకి చెప్పులు ధరించి రావడం వల్ల ఆహార స్వచ్ఛత దెబ్బతింటుంది. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా, గాలి వెలుతురు వచ్చేలా ఉంచుకోవాలి. ప్రతిరోజూ సాయంత్రం వంటగదిలో ఒక చిన్న దీపం లేదా వెలుగు ఉండేలా చూసుకోవడం వల్ల ఇంట్లో సిరిసంపదలు వృద్ధి చెందుతాయని వాస్తు పండితులు సూచిస్తున్నారు.

# గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మధ్య హైవోల్టేజ్ పోరు..

# మ్యాచ్ టికెట్లు ఎక్కడ కొనాలంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL 2026)లో మరో హై-వోల్టేజ్ పోరుకు సమయం ఆసన్నమైంది. మే 29న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (GT) వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (RR) జట్ల మధ్య ఫైనల్ బెర్త్ కోసం హోరాహోరీగా తలపడబోతున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో పోటీపడనుంది.

**న్యూ చండీగఢ్ రికార్డులు:**
ముల్లాన్‌పూర్‌లోని 'మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సామర్థ్యం 38,000గా ఉంది. 2024 నుంచి ఇది పంజాబ్ కింగ్స్ జట్టుకు అధికారిక హోమ్ గ్రౌండ్‌గా మారిపోయింది.

**పిచ్ రిపోర్ట్:** ఇది బ్యాటింగ్‌కు ఎంతో అనుకూలమైన పిచ్. ఇక్కడ ఇప్పటివరకు 16 ఐపీఎల్ మ్యాచ్‌లు జరగ్గా.. మొదట బ్యాటింగ్ చేసిన జట్లు 8 సార్లు, ఛేజింగ్ చేసిన జట్లు 8 సార్లు గెలిచాయి.

**రాజస్థాన్ కిరాక్ రికార్డ్:** ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే, రాజస్థాన్ రాయల్స్ ఈ మైదానంలో ఆడిన మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అజేయంగా నిలిచింది

**టికెట్లు ఎక్కడ కొనాలి?:**
క్వాలిఫయర్-2 మ్యాచ్ టికెట్లు District by Zomato యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

**టికెట్ ధరలు:** స్టాండ్‌లు, సీట్ల లభ్యతను బట్టి టికెట్ ధరలు రూ. 2,250 నుంచి రూ. 17,500 వరకు ఉన్నాయి. కస్టమర్లు తాజా ధరల కోసం డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ను చెక్ చేసుకోవచ్చు.

**టికెట్ బుకింగ్, ఎంట్రీ రూల్స్ ఇవే:**
స్టేడియానికి వెళ్లే ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నిర్వాహకులు కొన్ని కఠినమైన నిబంధనలను విధించారు.

**టికెట్ల పరిమితి:** ఒక ట్రాన్సాక్షన్‌కు గరిష్టంగా 4 టికెట్లు మాత్రమే బుక్ చేసుకోవచ్చు.. అంతకంటే ఎక్కువ టికెట్లు కావాలనుకుంటే bulkbooking@district.in ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

రెండేళ్లలోపు వారికి నో టికెట్: అన్ని వయసుల వారికి ప్రవేశం ఉంది. కానీ 2 సంవత్సరాల లోపు ఉన్నవారికి స్టేడియంలోకి వచ్చేందుకు టికెట్ అవసరం లేదు.. రెండు కంటే కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ టికెట్ తప్పనిసరి.

మైనర్ల పర్యవేక్షణ: 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు కచ్చితంగా టికెట్ కలిగిన పెద్దల
పర్యవేక్షణలోనే స్టేడియంలోకి రావాల్సి ఉంటుంది.

గేట్ల ఓపెనింగ్ టైమింగ్: మ్యాచ్ రాత్రి 7:30 కి ప్రారంభమవుతుండగా, స్టేడియం గేట్లు సాయంత్రం 4:00గావీ కే ఓపెన్ అవుతాయి. ఎలాంటి రద్దీ లేకుండా ప్రవేశించడానికి ముందే టికెట్లను దగ్గర సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.

బుకింగ్ టైమర్: టికెట్లు కార్ట్‌లో యాడ్ అయిన తర్వాత బుకింగ్ పూర్తి చేయడానికి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే ఉంటుంది.

M-Tickets **నిబంధన:** టికెట్ కొనుగోలు చేసిన తర్వాత డిజిటల్ టికెట్లను (M-tickets) డౌన్‌లోడ్ చేయడానికి వీలుండదు. ఇవి కేవలం ఐఅర్‌తీఅష్ఠ్ యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో మాత్రమే కనిపిస్తాయి. ఎంట్రీ దగ్గర దాన్నే చూపించాలి.

**రీఫండ్ పాలసీ:** ఐపీఎల్ టికెట్లు నాన్-కన్సిలబుల్, నాన్-రీఫండబుల్. ఒకవేళ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండా పూర్తిగా రద్దయితేనే రీఫండ్ చేయబడుతుంది.

# 15 ఏళ్లకే కోట్లకు పడగెత్తిన వైభవ్... ఆస్తి ఎంతో తెలుసా?

- 15 ఏళ్లకే క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీ
- రూ.10 కోట్లకు పైగా చేరిన నికర ఆస్తి
- ముంబైలో ఖరీదైన ఫ్లాట్, లగ్జరీ కార్లు, కోట్ల రూపాయల కాంట్రాక్టులు
- స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీగా పెరుగుతున్న సంపాదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత క్రికెట్ ప్రపంచంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోతోంది. ఐపీఎల్ 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) తరఫున సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత అతని సంపాదన, నికర ఆస్తిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. చిన్న వయసులోనే ఈ యువ కెరటం రూ.10 కోట్లకు పైగా ఆస్తిని కూడబెట్టడం విశేషం.

**ఐపీఎల్ ద్వారా కోట్ల ఆదాయం**
2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. రెండో ఏడాది కూడా అదే మొత్తాన్ని జీతంగా అందుకుంటున్నాడు. దీంతో రెండేళ్లలో అతని ఐపీఎల్ జీతం రూ.2.2 కోట్లకు చేరింది. దీనికి అదనంగా ఆడిన ప్రతి మ్యాచ్‌కు రూ.7.5 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడిన వైభవ్‌కు కేవలం మ్యాచ్ ఫీజుల రూపంలోనే సుమారు రూ.1.65 కోట్లు అందాయి. అతని అద్భుత ఆటతీరు చూస్తుంటే, వేలంలో చెల్లించిన మొత్తం చాలా తక్కువ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆస్తులు.. ఖరీదైన బహుమతులు**
క్రికెట్ ఆదాయంతో పాటు వైభవ్‌కు విలువైన ఆస్తులు కూడా ఉన్నాయి. ముంబైలో సుమారు రూ.2.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల విలువ చేసే విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను అతను కొనుగోలు చేశాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్‌లో ఉన్న అతని పూర్వీకుల ఇంటి విలువ కూడా రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని అంచనా.
2025 ఐపీఎల్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ సాధించినందుకు బహుమతిగా రూ.17 లక్షల విలువైన టాటా కర్వ్ ఈవీ కారును గెలుచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ సహ యజమాని రంజిత్ బర్తకూర్ అతనికి మెర్సిడెస్ బెంజ్ కారును బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం. 2026 అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు అప్పటి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నుంచి రూ.50 లక్షల నగదు బహుమతి కూడా అందుకున్నాడు.

**స్పాన్సర్‌షిప్‌లతో రెట్టింపు ఆదాయం**
ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, ఆస్తులు, బహుమతుల విలువ కలిపి సుమారు రూ.7 కోట్లుగా ఉన్నప్పటికీ, వైభవ్‌కు పెరుగుతున్న స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు అతని నికర ఆస్తిని గణనీయంగా పెంచుతున్నాయి. వివిధ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా వస్తున్న ఆదాయంతో అతని మొత్తం నికర ఆస్తి విలువ రూ.10 కోట్లు దాటి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఈ స్థాయిలో సంపాదించడం అతని ప్రతిభకు, భవిష్యత్తుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# వైభవ్ మామూలు ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తీయండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల వరద పారిస్తున్న 15 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 రన్స్ చేసి, త్రుటిలో ఫాస్టెస్ట్ సెంచరీ చేసే అవకాశాన్ని మిస్ చేసుకున్న వైభవ్ బ్యాటింగ్ కి ఆర్. అశ్విన్ ఫిదా అయ్యారు.

**వైభవ్‌కి దిష్టి తీయండి:**
నేను 15 ఏళ్ల కుర్రాడి కార్డును ఉపయోగించాలనుకోవడం లేదు.. కానీ, ఈ స్థాయి మానసిక పరిపక్వత సాధించడానికి ఈ వయసులో అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడాడో చెప్పండి?.. సూర్యవంశీ ఒక సాధారణ ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తగలకుండా చూసుకోవాలని వాళ్ళ అమ్మనాన్నలకు రవిచంద్రన్ అశ్విన్ సూచనలు చేశాడు.

**వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకతలు:**
సీజన్ లోపలే అద్భుతమైన మార్పులు: ఈ సీజన్ ఆరంభంలో షార్ట్ బాల్స్‌ను నేరుగా ఆడటానికి ప్రయత్నించినప్పుడు వైభవ్ టాప్ ఎడ్జ్ అవుతుండేది. కానీ, కేవలం ఒకే సీజన్ వ్యవధిలో తన బ్యాటింగ్‌ను మార్చుకున్నాడు.. ఎలిమినేటర్‌లో థర్డ్ మ్యాన్ మీదుగా అతను కొట్టిన ఆ అప్పర్ కట్ సిక్సరే అందుకు నిదర్శనం.. అంత త్వరగా తప్పులు సరిదిద్దుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నాడు.

# రష్మికపై ప్రేమతో మెడలో ఆర్!



రుహి సింగ్ యొక్క వైబ్రెంట్ పోర్షే ఫోటోషూట్





టాలీవుడ్ స్టార్ కపుల్స్ విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పెళ్లికి ఉందే ఇద్దరు ఎంతో వైరల్ అయిన జోడీ. వివాహం అనంతరం అదే నెట్టింట సంచలనం సృష్టిస్తున్నారు. తాజాగా ఎయిర్‌పోర్ట్‌లో కలిసి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఈ వీడియోలో విజయ్ దేవరకొండ మెడలో ధరించిన ఓ స్పెషల్ చైన్, దానికి ఉన్న పెండెంట్ అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తుంది. ఆ పెండెంట్‌పై -=- అనే అక్షరం స్పష్టంగా కనిపిస్తుండటంతో.. నెటిజన్లు దీనిపై భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. విజయ్ దేవరకొండ భార్య రష్మిక మందన్నపై ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి ఆర్ అనే అక్షరం ఉన్న పెండెంట్‌ను ధరించాడని అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు దీన్ని విజయ్ దేవరకొండకు సంబంధించిన -మంగళసూత్రం- అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. సాధారణంగా భర్త పేరు వచ్చేలా భార్యలు ఆభరణాలు ధరించడం చూస్తుంటాం. కానీ ఇక్కడ విజయ్ భార్య పేరులోని మొదటి అక్షరాన్ని పెండెంట్‌గా మార్చుకుని మెడలో వేసుకోవడం సరికొత్త -హస్బెండ్ గోల్స్- ను సెట్ చేసిందని అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఈ పెండెంట్ వెనుక భార్యపై ప్రేమే కాదు మరో ఆసక్తికరమైన ప్రచార కోణం కూడా ఉందనే చర్చ నడుస్తోంది. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న తదుపరి చిత్రం పేరు -రణబాలి-. ఈ సినిమా పేరు కూడా -=- అక్షరంతోనే ప్రారంభం కావడంతో? విజయ్ ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా అటు భార్యపై ప్రేమాభి మానాలను, ఇటు సినిమా ప్రమోషన్‌ను ఒకే పెండెంట్‌తో మేనేజ్ చేస్తున్నాడంటూ కొందరు అభిప్రాయ పడుతున్నారు. వివాహం తర్వాత ఈ క్రేజీ కపుల్ కలిసి నటిస్తోన్న మొదటి చిత్రం -రణబాలి- కావడం గమనార్హం. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పీరియాడిక్ డ్రామా 1854 నుండి 1878 మధ్య కాలంలో జరిగిన కొన్ని చారిత్రక అంశాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. చరిత్ర పుస్తకాల్లో మరుగున పడిపోయిన కొన్ని వాస్తవ సంఘటనలను, లభించిన రికార్డుల ద్వారా ఈ సినిమాలో చూపించబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి -ఆర్- వెనుక ఉన్న అసలు సంగతి తేలాలంటే? విజయ్-రష్మికలో ఎవరో ఒకరు ఓపెన్ అయితే తప్ప ఆ గుట్టు వీడదు. సాధారణంగా ఇలాంటి సూచికలు చాలా మంది సెలబ్రిటీల మెడలో కనిపించడం సహజమే. వాటి గురించి కలిసినప్పుడు ప్రశ్నించినా? ఏమంత ఎగ్జైట్ మెంట్ గా భావించని సమాధానాలే వస్తుంటాయి.



మృణాల్ ఠాకూర్ చిక్ ఇండోర్ లుక్‌లో క్యాజువల్ గ్లామ్‌ని పునర్నిర్వచించాడు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965